

నేడు వేతనంతో కూడిన సెలవు

ప్రజాశక్తి-విజయనగరం

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మికులకు, క్రేన్ ఆపరేటర్లకు వేతనంతో కూడిన సెలవు అమలు చేయాలని ఆయా యాజమాన్యాలకు కార్మికశాఖ ఉప కమిషనర్ ఎస్‌డివి ప్రసాదరావు ఆదేశాలు జారీ చేశారు. మేడే రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించిందని, ఎవరైనా ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్మిక దినోత్సవం రోజు పని చేయించుకున్నందుకు ఆ రోజుకు రెట్టింపు వేతనాన్ని ఆ కార్మికునికి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

అకాల వర్షం.. రైతన్నకు టెన్షన్

పార్లు గ్రామంలో పిడుగు పడి బాలుడు మృతి ..మరొకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-బొబ్బిలి, శృంగవరపుకోట

జిల్లాలో పలుచోట్ల బుధవారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఎస్.కోట మండలంలో పిడుగుపడి 8ఏళ్ల బాలుడు మృతి చెందాడు. దారపర్తి పంచాయతీ పొర్లు గ్రామంలో గురువారం వర్షంతో పాటు పిడుగు పడటంతో 3వ తరగతి చదువుతున్న కేరంగి కిరణ్ (8)తో పాటు ఒక ఆవు మృతి చెందింది. కిరణ్, మరో యువకుడు బోయిన అనిల్ (19)తో కలిసి పొలంలో పశువులు కాస్తున్నారు. సాయంత్రం అకాల వర్షం పడడంతో వీరు ఓ చెట్టు కిందకు చేరుకున్నారు. ఈనేపథ్యంలో పిడుగు పడడంతో కిరణ్, అనిల్ తీవ్రంగా గాయపడ్డారు. ఒక ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే వీరిని ఎస్.కోటలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా, కిరణ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన అనిల్‌ను విశాఖ కెజిహెచ్‌కు తరలించారు.



మృతి చెందిన బాలుడు కేరంగి కిరణ్

రోజంతా వర్షం

ఎస్.కోట మండలంలో బుధవారం ఉదయం నుండి జల్లులు జల్లులుగా వర్షం కురిసింది. ఈ వర్షం ప్రజలకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగించినప్పటికీ నువ్వుల పంట వేసుకున్న రైతులకు కొంత ఇబ్బందులు పెట్టిందనే చెప్పాలి. కొన్నిచోట్ల మళ్లల్లో వర్షపు నీరు నిల్వ ఉండి నువ్వులు విత్తనాలు పప్పు గారి పోయాయని నువ్వులు పప్పు గారి పోయిన చోట్ల మళ్లీ విత్తనాలు చల్లుకోవాలని రైతులు వాపోయారు. ఈదురు గాలులకు చాలాచోట్ల మామిడికాయలు రాలిపోయాయి. పట్టణంలోని విశాఖ, అరకు ప్రధాన రహదారిలో వర్షపు నీరు నిల్వ ఉండి వాహనదారులు పాతచారులు ఇబ్బందులు పడ్డారు.



గున్నతోటవలసలో మొక్కజొన్నను టార్పాలిన్‌తో కప్పుతున్న రైతులు

వేపాడ: మండలంలోని బుధవారం మధ్యాహ్నం ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. గత రెండు రోజులుగా విపరీతమైన ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనాన్ని కలిగించింది. వర్షంతో కొంత వరకూ విద్యుత్తు అంతరాయం ఏర్పడింది.

బొబ్బిలి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం రాత్రి, బుధవారం మోస్తరు వర్షం కురిసింది. వర్షంతో రైతుల్లో టెన్షన్ నెలకొంది. వర్షాలకు మొక్కజొన్న, వరి పంట తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గున్నతోటవలస, పెంట, పనుకువలస, కొత్తపెంట, తదితర గ్రామాల్లో మొక్కజొన్న తడిపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఎం.బూర్జవలసలో వరిపంట తడిసిపోయింది. తడిసిపోయిన పంటలకు కాపాడుకునేందుకు రైతులు తంటాలు పడుతున్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాల్సిందే..

కలెక్టరేట్ వద్ద ధర్నాలో విఆర్‌ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు వెంకన్న, జిల్లా గౌరవాధ్యక్షులు బి.సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కె.గురుమూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ వ్యవస్థలో సుమారు 20 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు పని చేస్తున్నారని,గ్రామాల్లో నివసిస్తూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం విఆర్‌ఎలకు ఒక్క రూపాయి కూడా వేతనం పెంచకపోగా డిఎను కూడా ఉపసంహరించి రికవరీ చేశారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అయినా జీతాలు పెరుగుతాయని, ప్రమోషన్లు అమలు చేస్తారని ఆశించామని, 9 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నైట్ వాచ్‌మెన్, అటెండర్ డ్యూటీలు కూడా చేయిస్తున్నారని అన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న విఆర్‌ఎలు, ఆ సంఘం నాయకులు

రీ సర్వే పేరుతో ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేయాల్సి వస్తుందన్నారు. అదనపు పని భారం పెంచినా టిఎ, డిఎల గురించి మాత్రం పట్టించుకోలేదన్నారు. పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో విఆర్‌ఎలకు మూడేళ్లగా ఆ రాష్ట్ర ప్రభుత్వం పే స్కేలు ఇచ్చి ఆదుకుంటోందన్నారు. మన రాష్ట్రంలో కూడా పే స్కేలు అమలు చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమ డ్యూటీలు రద్దు చేసి వాచ్‌మెన్లు, అటెండర్లు ఎక్కడైతే అవసరమో అక్కడ సీనియార్టీ ఉన్న విఆర్‌ఎలను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరారు. అటెండర్, నైట్ వాచ్‌మెన్ ప్రమోషన్ కోటాను 20 నుండి 70శాతం పెంచాలని, అక్రమ డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా 20న సమ్మె

ప్రజాశక్తి- బొబ్బిలి

కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా మే 20న సమ్మెకు తామంతా సిద్ధమని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలన కాలం తరువాత భారతదేశం కార్మికవర్గం పోరాడి కార్మికులకు రక్షణగా 44 చట్టాలు సాధించుకుందని అటువంటి చట్టాలను బ్రిటిష్ వారి కంటే దారుణంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరించేలా 4 లేబర్ కోడ్స్ చట్టాలను అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. కనీస వేతనాలు చట్టం రద్దు, సమ్మె హక్కు రద్దు, 8 గంటల నుండి 12 గంటలు పని, సమ్మెలు చేస్తే జైలుకు పంపిస్తాం అని కొత్త చట్టాల్లో పొందుపరిచారన్నారు. యావత్ కార్మికవర్గం మోడీ ప్రభుత్వం చేస్తున్న ఈ చట్టాలకు వ్యతిరేకంగా మే 20 జరిగే సమ్మెను జయప్రదం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక ఉద్యమాలు, పోరాటాలను అణగదొక్కే విధంగా ఈ చట్టాలు ఉన్నాయని కార్మిక వర్గం చావో, రేవో తేల్చుకోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరీ, రామారావు, జి.వాసు, జి.శంకర్రావు, బి.వెంకటి, కార్మికులు పాల్గొన్నారు.

బొబ్బిలి పట్టణ అంగనవాడీ కార్మికుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు మాట్లాడుతూ ఎందరో కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న చట్టాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం రద్దుచేసి పరమ దుర్మార్గమైన కొత్త లేబర్ చట్టాలను అమలు చేయాలని చూస్తుందని దీనికి మే 20 సమ్మె ద్వారా బుద్ధి చెప్పాలని కోరేరు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టిందేకాక కార్మికుల శ్రమను దోపిడీ చేయడానికి కార్మికుల హక్కులను రద్దు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ప్రాజెక్ట్ అంగనవాడి యూనియన్ నాయకులు జె. కామేశ్వరి, ఉమా అంగన్వాడీలు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు

పెళ్లి బృందంపై తేనెటీగల దాడి

ప్రజాశక్తి - వంగర

ఓ వివాహ వేడుకల్లో పలువురుపై తేనెటీగలు దాడి చేయడంతో అస్వస్థతకు గురయ్యారు. శివ్వాంలో బుధవారం ఓ వివాహ వేడుకల్లో పలువురు పెండ్లి కుమార్తెను తీసుకువచ్చేందుకు గ్రామ శివారులో ఉన్న ఓ మర్రిచెట్టు వద్దకు వెళ్లారు. అయితే ఒక్కసారిగా తేనెటీగలు గ్రామానికి చెందిన బిల్లాన రామారావు, అలజంగి ప్రేమ్ కుమార్, బిల్లాన ప్రతాప్, కుప్పిలి నితిన్, కిరణ్‌తో పాటు మరి కొంతమందిపై దాడి చేయడంతో అక్కడ ఉన్న వారంతా ఒక్కసారిగా పరుగులు తీశారు. తేనెటీగల దాడిలో గాయపడి అస్వస్థతకు గురైన వీరంతా వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలి వెళ్లడంతో అక్కడ వైద్యాధికారి సిహెచ్ జ్యోతి వైద్య తనిఖీలు చేశారు. వైద్య సిబ్బంది తవిటమ్మ, సంధ్యారాణి వెంకన్న పాల్గొన్నారు.



గాయపడిన వారికి చికిత్స చేస్తున్న వైద్యులు



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సిహెచ్‌ఒలు

మూడో రోజుకు సిహెచ్‌ఒల సమ్మె

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

తమ డిమాండ్ల సాధనకు వైద్య ఆరోగ్య శాఖలో ఎంహెచ్‌ఎం కింద పనిచేస్తున్న సిహెచ్‌ఒలు చేపట్టిన సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎం.ప్రసన్నకుమారి, రమణ మాట్లాడుతూ రెండేళ్లగా జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. 6ఏళ్లు దాటిన సిహెచ్‌ఒలను క్రమబద్ధీకరించాలని, ఇతర ఉద్యోగులతో సమానంగా 23శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ప్రతి నెలా శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని, ఏటా 5శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ లను తీర్చే వరకు సమ్మె ను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పి.తేజేస్విని, కె.మౌనిక, పరిమళ, విజయలక్ష్మి, హరీష్, కనకదుర్గ ఉద్యోగులు పాల్గొన్నారు.

మినుములు కొనుగోలు చేయండి

జాయింట్ కలెక్టర్‌కు ఎపి రైతు సంఘం లేఖ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మినుములు కొనుగోలు చేసి రైతులకు ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌కు లేఖ రాశారు. ఆ లేఖను మీడియాకు విడుదల చేశారు. జిల్లాలో మినుముల కొనుగోలు కేంద్రం ప్రారంభించినా ఇంత వరకు ఒక్క క్వింటా కూడా కొన లేదన్నారు. సంబంధిత యంత్రాంగం కాల యాపన చేస్తూ రైతులను దగాచేస్తూ పొమ్మన లేక పొగ పెట్టే విధంగా ఉందన్నారు. రైతుల అవసరాల రీత్యా కాలయాపణ చెస్తే ఎంత కొంతకు వ్యాపారులకు అమ్ముకుంటారనే మోస పూరిత ఆలోచన కనిపిస్తోందని తెలిపారు. గతంలో రెండు పర్యాయాలుధర మార్కెట్ లో తగ్గినప్పుడు మినుములు పంట ప్రభుత్వ కొనుగోలు చేసి రైతులను ఆదుకోనే అనుభవం ఉందని, అందువల్ల జాయింట్ కలెక్టర్ వెంటనే కొనుగోలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలి కోరారు.

ఎపిజిఇఎ జిల్లా ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విజయనగరం జిల్లా కార్యవర్గ ఎన్నికలు మే 4న కెఎల్‌పురంలోని ఆసంఘం కార్యాలయంలో జరుగుతాయని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఎన్నికల అధికారి జి.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసేందుకు ఆసక్తిగల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు త ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. 4వ తేదీ ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 11 గంటలకు ఉపసంహరణ, 11.30గంటలకు పోటీ అభ్యర్థుల ప్రకటన, 12గంటల నుండి 1 గం వరకు ఎన్నిక నిర్వహణ, తరువాత ఫలితాల ప్రకటన ఉంటుందని తెలిపారు.

మహనీయుల గొప్పతనాన్ని తెలుసుకోవాలి

బసవేశ్వర జయంతిలో కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

మహనీయుల జీవితాలను అధ్యయనం చేసి, వారి గొప్పదనాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగింది. జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అంబేద్కర్, బసవుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహానుభావుల త్యాగం, గొప్పదనాన్ని ప్రతీఒక్కరూ తెలుసుకొని చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం గొప్పవారి జీవిత చరిత్రలను చదవాలన్నారు. బసవేశ్వరుడు 12వ శతాబ్దంలోనే సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారని కొనియాడారు. సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ బేధాలను, లింగ వివక్షతను వ్యతిరేకించి, లింగాయత్ ధర్మాన్ని స్థాపించారని చెప్పారు. అప్పట్లోనే సామాజిక చైతన్యం కోసం కృషి చేసిన బసవేశ్వరుడు, తదనంతర కాలంలో ఎంతోమంది చైతన్యకారులకు స్ఫూర్తి నిచ్చారని అన్నారు. ముందుగా సెట్విజ్ ఇన్‌ఛార్జి సిఇఒ సోమేశ్వర్రావు మాట్లాడుతూ బసవేశ్వరుడి జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎస్.శ్రీనివాసమూర్తి, టూరిజం అధికారి కుమాస్వామి, సెట్విజ్ సిఇఒ బివి సత్యనారాయణ, డిపిఒ టి.వెంకటేశ్వర్రావు, జెడిఎ తారకరామారావు, కలెక్టరేట్ ఎఒ దేవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బసవేశ్వర చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

డైట్ కాలేజీలను తెరిపించాలని వినతి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

2019 లో మూత పడ్డ ఉపాధ్యాయ శిక్షణా కలశాలలు (డైట్)ను తిరిగి తెరిపించి పూర్వ వైభవం కల్పించాలని బిఇడి, ,డైట్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.చంద్రశేఖర్, శ్రీనివాస్ మోహన్, అప్పల నాయుడు, రాఘవ కుమార్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులకు బుధవారం వినతి అందజేశారు. తోటపాలెంలో ఒక ప్రైవేట్ కాలేజీలో సమావేశమైన ప్రతినిధులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడుకు తమ సమస్యలు తెలిపారు. డైట్ కాలేజీలు మూతపడడం వల్ల జీవనభృతి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు డి. శ్రీనివాస్ , బంకపల్లి శివ ప్రసాద్, రామకృష్ణ, మోహన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీకి వినతినిస్తున్న డైట్ కళాశాలల ప్రతినిధులు

బాడీబిల్డింగ్ పోటీల్లో వెంకటరమణకు మూడో స్థానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎన్‌టిఆర్ జిల్లాలో జరిగిన మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ పోటీల్లో జిల్లా నుంచి పాల్గొన్న కోరాడ వెంకటరమణ 85 కేజీల విభాగంలో మూడో స్థానంలో నిలిచి సత్తా చాటారు.ఈ సందర్భంగా వెంకటరమణను జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి శంకరరావు, కోరాడ శ్రీనివాసరావు అభినందించారు.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లాలో యూత్ క్లబ్ బెజ్జపురం ఎన్జీవో ఆధ్వర్యంలో బాలలకు అందుబాటులో న్యాయం కార్యక్రమం ద్వారా వివిధ ప్రదేశాలలో దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రచారం నిర్వహించారు. మత పెద్దలతో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ బెజ్జిపురం డైరెక్టర్ ఎం ప్రసాద్ రావు, బాలల సంరక్షణ విభాగ సిబ్బంది దేవాలయ అర్చకులు, చర్చి పాస్టర్స్, గ్రామస్తులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు. వారందరితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

పన్ను ఎగవేతదారులపై ఎఫ్‌ఐఆర్ : జెసి

ప్రజాశక్తి-విజయనగరం

పన్ను ఎగవేతదారులకు సంబంధించి ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేయించేందుకు యంత్రాంగం చర్చించి తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర పన్నుల సంయుక్త కమిషనర్, ఉప కమిషనర్, జిల్లా సర్వే, భూమి రికార్డుల అధికారి, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ జిఎస్‌టి బకాయిలు, జనరల్ సేల్స్ టాక్స్, వ్యాట్ చట్టంలో గల బకాయిలు, రెవిన్యూ రికవరీ కేసులకు సంబంధించి, పన్ను ఎగవేతదారుల నుంచి బకాయి రాబట్టేందుకు మిగతా శాఖలు సహకరించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్‌పి సౌమ్యలత, ఆర్‌డిఒ కీర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పాలిసెట్‌కు 85.3 శాతం హాజరు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లాలోని బొబ్బిలి, గజపతినగరం, విజయనగరంలో 23 కేంద్రాల్లో జరిగిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు 85.3 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 23 కేంద్రాల్లో 8134 మంది హాజరు కావాల్సి ఉండగా 6938 మంది హాజరయ్యారు. 1196 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. బాలురు 4083 మంది, బాలికలు 2855 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మాస్టారి సేవలు ఆదర్శప్రాయం

ప్రజాశక్తి-దత్తిరాజేరు

చుక్కపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేసిన కానూరు ఈశ్వరరావు మాస్టారు ఆదర్శప్రాయులని ఎంఇఒ వై.సుధాకర్ కొనియాడారు. విద్యార్థులతో మమేకమై అంకితభావంతో పనిచేశారని, అటువంటి వారు ఉద్యోగ విరమణ చేయడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చప్ప చంద్రశేఖరరావు, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సూర్యనారాయణ, పాఠశాల హెచ్‌ఎం రెల్లి రాము నాయుడు, యుటియఫ్ నాయకులు కిల్లాడ అప్పారావు, పి.రాంప్రసాద్, చంద్రరావు, హరీష్, డిపిఆర్‌టియు,పిఆర్‌టియు, ఎపిటిఎఫ్ నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



ఈశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నగరంలో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య 43వ డివిజన్‌లో పర్యటించారు. 52వ నెంబర్ సచివాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఉన్న అన్నాక్యాంటీన్‌లో ప్రజలకు అందుతున్న అల్పాహారం ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ కాలువలో చెత్తాచెదారాలు పేరుకుపోకుండా పూడికతీతను తొలగించాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు.

ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా యుగంధర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఎల్‌వి యుగంధర్ ఎన్నికయ్యారు. ఈనెల 28న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ట్రెజరీ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో విజయనగరం జిల్లా ట్రెజరీకి చెందిన ఎల్.వి.యుగంధర్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఈ సందర్భంగా ట్రెజరీ ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి పి.ఎస్. కిరణ్‌కుమార్, జిల్లా ట్రెజరీ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.



యుగంధర్‌ను సత్కరిస్తున్న ట్రెజరీ ఉద్యోగులు

వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేడే

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పట్టణంలోని వనితా వాకర్స్ క్లబ్ ఫోర్ట్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.కోట జంక్షన్లో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముల్లపూడి సుభద్రా దేవి రిక్షా కార్మికులకు తువ్వాళ్ళు, కూరగాయలు విక్రయించే మహిళలు, పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ డిప్యూటీ గవర్నర్ సుభద్ర దేవి మాట్లాడుతూ సమాజం కోసం నిరంతరం కష్టించి పనిచేసే కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు. హ్యూమన్ రైట్స్ రాష్ట్రఅధ్యక్షులు ఎస్.అచ్చిరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. వాకర్స్‌క్లబ్ పూర్వపు గవర్నర్ కొత్తలి ఎర్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునకు ఘన స్వాగతం

- భారీగా తరలి వచ్చిన తెలుగు యువత
- చీపురుపల్లిలో భారీ ర్యాలీ
- అమ్మవారి గుడిలో నాగార్జున ప్రత్యేక పూజలు



చీపురుపల్లి: బైక్ ర్యాలీ చేస్తున్న యువత

ప్రజాశక్తి - చీపురుపల్లి

కిమిడి నాగార్జునకు డిసిసిబి ఛైర్మన్ పదవి రావడంతో నియోజకవర్గంలో యువత బుధవారం ఆయనకు ఘన స్వాగతం పలికారు. తాజాగా సిఎం చంద్రబాబు నాగార్జునకు ఉమ్మడి విజయనగరం జిల్లా డిసిసిబి అధ్యక్ష పదవి ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే డిసిసిబి ఛైర్మన్‌గా ప్రకటించిన మూడవ రోజైన బుధవారం నాగార్జున చీపురుపల్లి వచ్చారు. దీంతో యువత భారీ బైక్ ర్యాలీతో నాగార్జునుకి ఘన స్వాగతం పలికారు. నాగార్జున నివాసం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ఆంజనేయపురం మెయిన్ రోడ్డు మీదుగా స్థానిక కనకమహలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు సాగింది. మూడు రోడ్లు కూడలి వద్ద నాగార్జునతో కేక్ కట్ చేయించి నాగార్జునిపై తెలుగు తమ్ముల్లు పూల వర్షం కురిపించారు. అనంతరం కనకమహలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలను నాగార్జున నిర్వహించారు. ఆలయం వద్ద ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు నాగార్జునికి ఆశీర్వచనాలు అందజేసి ప్రసాదాలను అందజేశారు.

జిల్లాలో అందరినీ కలుపుకొని వెళ్తాను : నాగార్జున

ఉమ్మడి జిల్లాలో ఉన్న టిడిపి నాయకులను, కార్యకర్తలను, రైతాంగాన్ని కూడా కలుపుకొని వెళ్తానని డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం చీపురుపల్లి వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి తనకు డిసిసిబి అధ్యక్ష పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, నారా లోకేస్‌కి కృతజ్ఞతలను తెలిపారు. గత ఆరేడేళ్ల నుండి తన శక్తినంతటిని టిడిపి బలోపేతం కోసం, కార్యకర్తల బలోపేతం కోసం మాత్రమే ఉపయోగించానని రానున్న రోజులలో కూడా టిడిపి, కార్యకర్తల బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. చీపురుపల్లిని జిల్లాకు తీసుకు వెల్లడం కాదని జిల్లానే చీపురుపల్లికి తీసుకు వస్తానని అన్నారు. భవిష్యత్‌లో కూడా కార్యకర్తలు, ప్రజలు తమ అభిమానాన్ని తనపై ఉంచాలని నాగార్జున కోరారు.

నాగార్జునతోనే మా ప్రయాణం

గడిచిన ఆరేళ్ల పాటు తమని స్వంత కుటుంబ సభ్యులుగా ముందుండి నడిపించిన నాగార్జునతోనే తమ భవిష్యత్ అని తెలుగు యువత తెగేసి చెప్పింది. భవిష్యత్‌లో కూడా తమ ప్రయాణం నాగార్జునతోనే కొన సాగుతుందని ర్యాలీలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు ముల్లు రమణ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు రెడ్డి లక్ష్మణరావు, మాలమహానాడు నియోజకవర్గం అధ్యక్షులు సబ్బి సోనియా, ఏరియా ఆసుపత్రి సలహాకమిటీ సభ్యులు ఆరతిసాహు, మీసాల శ్రీధర్ నాయుడుపాల్గొన్నారు.

డిసిసిబి ఛైర్మన్‌కు అభినందనలు వెల్లువ

డెంకాడ : నూతన డిసిసిబి ఛైర్మన్‌గా నియమితులైన కిమిడి నాగార్జునకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెంకాడ మాజీ జెడ్‌పిటిసి సభ్యులు పతివాడ అప్పలనారాయణ, డెంకాడ మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ ప్రదీప్ రాజు, తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు చిల్లా పద్మ, ఎస్‌సి సెల్ కార్యదర్శి చీకటి సుహాసిని పాల్గొన్నారు.



విజయనగరం: నాగార్జునను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

విజయనగరం కోట: బుధవారం ఉదయం విజయనగరంలోని పైడితల్లి అమ్మవారిని కిమిడి నాగార్జున దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు తెదేపాలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అనంతరం విజయనగరం కోటలో ఆయనకు టిడిపి నాయకులు ఐవిపి రాజు, కొండపల్లి కొండలరావు, కొండపల్లి బాష్కరనాయుడు, అల్లు విజయ్‌కుమార్, ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, కంది మురళీ నాయుడు తదితరులు అభినందనలు తెలిపారు.



శ్రీశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపక బృందం

శ్రీశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి- బొబ్బిలి

మహాకవి శ్రీశ్రీకి స్థానిక వాసు కళాశాలలో బుధవారం ఘన నివాళులర్పించారు. శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) జయంతి కార్యక్రమాన్ని బుధవారం కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె. విజయగౌరి మాట్లాడుతూ శ్రీశ్రీ అలజడి మా ఊపిరి, ఆందోళన మా జీవితం, తిరుగుబాటు మా వేదాంతం.. అంటూ పేదల పక్షాన నిలబడిన గొప్ప వ్యక్తి, మహాకవి, తెలుగు సాహిత్యంతో అందరినీ ప్రభావితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణదాసు, ఆనెం శ్రీనివాస్, శంబంగి శ్రీనివాస్, మల్లేశ్వరరావు, బ్రహ్మాజీ, ప్రవీణ, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్‌కు కార్డు తప్పనిసరి

ప్రజాశక్తి - వేపాడ

మండలంలో ఉన్న సీనియర్ సిటిజన్స్‌కు ప్రభుత్వం నుంచి రాయితీలు పొందాలంటే కచ్చితంగా కార్డు ఉండాలని ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 58 సంవత్సరాలు దాటిన మహిళలు, 60 సంవత్సరాలు పూర్తయిన పురుషులు గ్రామ సచివాలయాలలో ఈ సీనియర్ సిటిజన్ కార్డు కోసం 40 రూపాయలు రుసుము చెల్లించి పొందాలన్నారు. ఈ కార్డు వివరాలు కోసం సచివాలయంలో సంప్రదించాలని చెప్పారు. సీనియర్ సిటిజన్ కార్డు ఉన్న వారికి బస్సు ప్రయాణం చేసేటప్పుడు, ట్రైన్ ప్రయాణం చేసినప్పుడు, బ్యాంకింగ్ ద్వారా ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను పొందవచ్చునని ఈ అవకాశాన్ని సీనియర్ సిటిజన్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుట్టు మిషన్ ధ్రువపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి- శృంగవరపుకోట

టెక్స్‌టైల్స్ అండ్ గార్మెంట్స్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వృత్తి నైపుణ్యం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా స్కీమ్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఇన్ టెక్స్ టైల్స్ సెక్టార్ సమర్థ అనే పథకం ద్వారా ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చింది. సూయింగ్ మిషన్ ఆపరేటర్ శిక్షణ పొంది పరీక్షల్లో పాసైన మొదటి రెండు బ్యాచ్‌లకు చెందిన 46 మంది అభ్యర్థులకు పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న కౌముద్ ఎగ్జామ్ ప్రైవేట్ లిమిటెడ్ శిక్షణ కేంద్రం వద్ద శిక్షకురాలు ఎం. మనీ బుధవారం వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. డి.సూర్యారావు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రాన్నిస్తున్న తెలికుల సంఘం నాయకులు

ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- లక్కవరపుకోట

అఖిల గాండ్ల తెలికుల సంక్షేమానికి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టిపల్లి శ్రీనివాసరావు కోరారు. బుధవారం జిల్లా సంఘం సభ్యులతో కలిసి ఆయన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని ఆమె స్వగృహంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేయాలని కోరారు. అనంతరం మండల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ సలహాదారులు కెవి రామారావు, రాష్ట్ర జిసి మెంబర్ గండేపల్లి అప్పారావు, జిల్లా కోశాధికారి పసాది వెంకట కేశవ, జిల్లా సహాయ కార్యదర్శి కెల్ల కృష్ణమోహన్ పాల్గొన్నారు.



పద్యాల పోటీలో పాల్గొన్న పిల్లలు

తెలుగు పద్యాలపై విద్యార్థులకు పోటీ

ప్రజాశక్తి - డెంకాడ

స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు తెలుగు పద్యాలపై పోటీ నిర్వహించారు. సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొని పద్యాలపై పోటీ పడ్డారు. ఈ పద్యాల పోటీలో 9వ తరగతికి చెందిన యువిఎస్ వర్షితకి ప్రథమ, ఏడో తరగతి చదువుతున్న ఆర్. వెంకటలక్ష్మికి ద్వితీయ, బి.శశి తృతీయ స్థానంలో గెలుపొందారు. వీరికి వేసవి శిక్షణ తరగతులు ముగింపు రోజున బహుమతులు ప్రదానం చేస్తామని గ్రంథాలయాధికారి మహేష్ తెలిపారు.

ప్రముఖ కంపెనీల్లో అప్రెంటీస్ అవకాశాలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఐటిఐ పాసైన వారికి మైలాన్ లేబరేటరీ పరిశ్రమలో అప్రెంటిస్ ఖాళీలు, విజయనగర్ బయోటెక్‌లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటిఐ కళాశాల కన్వీనర్ టివి గిరి తెలిపారు. సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐ కన్వీనరును సంప్రదించాలని తెలిపారు. పదో తరగతి, ఐటిఐ (ఎలక్ట్రీషియన్/ఫిట్టర్), ఆధార్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ (2) తో పాటుగా బయోడేటాతో మే 2వ తేదీ లోపు సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9849118075 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

మేడే సందర్భంగా మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం ఎపి విద్యుత్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు, ఉచిత మజ్జిగ పంపిణీ జరుగనుందని యూనియన్(1104) కార్యదర్శి సురగాల లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. మేడే వేడుకలకు ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ ఎస్ఇ మువ్వల లక్ష్మణరావు, విద్యుత్ శాఖ అధికారులు హాజరవుతారని, ఉద్యోగులంతా జయప్రదం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - భోగాపురం

ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం రాత్రి హైవేపై చాకివలస జంక్షన్ వద్ద ఈ ఘటన జరిగింది. కాకినాడ సమీపంలోని యానాముకు చెందిన కందం డమామహేశ్వరరావు (32) రాజాపులోవ సమీపంలోని పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి వ్యక్తిగత పనిమీద భోగాపురం వచ్చి తిరిగి వెళుతుండగా ప్రమాదానికి గురయ్యాడు. దీనిపై పోలీసులకు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - వంగర

మండలంలోని అరసాడ సెంటర్ వద్ద ఫ్లెక్సీ కడుతుండగా విద్యుత్ వైర్లు తగిలి మగ్గూరు గ్రామానికి చెందిన రొంగలి సత్యనారాయణ బుధవారం తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు 108లో రాజాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తాటి చెట్టు పైనుంచి పడి ఒకరికి గాయాలు

మండలంలోని అరసాడలో అదే గ్రామానికి చెందిన దవలసింగి పైడియ్య తాటి చెట్టు పై నుండి కింద పడి బుధవారం గాయపడినట్లు స్థానికులు తెలిపారు.

భక్తుల మృతిపై పలువురి దిగ్భ్రాంతి

ప్రజాశక్తి-విజయనగరం

సింహాచలం చందనోత్సవానికి వచ్చిన ఏడుగురు భక్తుల దుర్మరణం దురదృష్టకరమని రాష్ర ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. సింహాద్రి అప్పన్న దర్శనార్థం వచ్చిన భక్తులు గోడకూలి మృత్యువాత పడడం విచారకర మని మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

చీపురుపల్లి : సింహాచలం చందనోత్సవంలో భక్తుల మృతిపై మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్ బుధవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో గోడకూలి భక్తులు మృతి చెందడం బాదాకరమైన విషయం అని అన్నారు. చీపురుపల్లి ఎంపిపి ఇప్పిలి వెంకటనర్సమ్మ కూడా ప్రమాద సంఘటన పైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

శృంగవరపుకోట: సింహాచలం క్షేత్రంలో మంగళ వారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడం విచారకరమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

డ్యామ్ పక్కనే ఊరున్నా.. మంచినీరు రాదన్నా

ప్రజాశక్తి- శృంగవరపుకోట

డ్యామ్ పక్కనే ఊరు అయినా మంచినీరు రావట్లేదని చినకండేపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం గ్రామస్తులు ప్రజాశక్తితో మాట్లాడుతూ చినకండేపల్లి గ్రామం తాటిపూడి రిజర్వాయర్‌కు కిలోమీటర్ దూరంలోనే ఉంటుందని గ్రామంలో వీధి కొళాయిల ద్వారా వచ్చే నీరు రెండు రకాలుగా ఉంటుందని చెబుతున్నారు. పాలు మాదిరిగా తెల్లగా బ్లీచింగ్ కలిపే విధంగా ఒకసారి, మరోసారి ఎర్రగా పెట్రోల్ కలర్‌లో నీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి జలగ పిల్లలు, చిన్న చిన్న పురుగులు కూడా వస్తాయని తాగటానికి వంట చేసుకునేందుకు ఈ నీటిని ఉపయోగిస్తున్నామని చెప్పారు. తమ ఊరు పక్కన ఉన్న డ్యామ్ నుంచి ఎక్కడెక్కడికో మంచి నీరు సరఫరా అవుతుందని ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న తమ గ్రామానికి మాత్రం మంచినీరు సరఫరా కావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కొళాయి ద్వారా వస్తున్న ఎర్రటి రంగు నీరు

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి- రాజాం

పట్టణంలోని గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ)లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభించినట్లు పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ బి. భాస్కర్ రావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి గల అభ్యర్థులు www.iti.ap.gov.in ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో 24లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ మేరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ అనంతరం పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎస్ఎస్‌సి మార్క్ మెమో, టిసి, ఆధార్, స్టడీ, కుల ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ కాపీలతో పాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపర్చి మే 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు ప్రభుత్వ ఐటిఐ రాజాం కాలేజీలో ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసుకోవాలని కోరారు. కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, మెకానిక్ డీజిల్ కోర్సులకు కాల వ్యవధి ఒక్క సంవత్సరం ఉంటుందని, ఫిట్టర్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, కోర్సులకు కాల వ్యవధి రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. రాజాం నియోజకవర్గం పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ బి. భాస్కర్ రావు కోరారు.

శిక్షణ తరగతులు సద్వినియోగం

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న కిషోర బాలికా వికాసం వేసవి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ పిఒ జె.విజయలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కిషోర్ వికాసం వేసవి శిక్షణా తరగతులపై మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ నుండి జూన్ 10 వరకు మండలంలో ఆయా సచివాలయాల పరిధిలో ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. 15 నుంచి 18 సంవత్సరాలు కిషోర బాలికలను గుర్తించి ఐదు నుండి 20 మంది పిల్లల వరకు ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వాళ్లకు ప్రతి మంగళ, శుక్ర వారాలలో సమావేశం ఏర్పాటు చేసి మహిళా అక్రమ రవాణా, ఆరోగ్య సమస్యలు నివారణ, బాల్య వివాహాలు వల్ల నష్టాలు, రక్తహీనతకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నెలసరి సమయంలో పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవలసిన పోషకాహారం తదితర విషయాలపై గ్రామంలో ఉన్న మహిళా పోలీస్, ఏఎన్ఎం, ఆశ, అంగనవాడి టీచర్, విఒఎల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఈ శిక్షణా ఎంఇఒ సిహెచ్ లక్ష్మణరావు, పిరిడి మెడికల్ ఆఫీసర్ భరద్వాజ్, వెలుగు ఎపియం భాగ్యలక్ష్మి, సెక్టార్ సూపర్‌వైజర్లు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి: మాట్లాడుతున్న పిఒ విజయలక్ష్మి

కిషోర వికాసంపై సభ్యులకు శిక్షణ

బొండపల్లి: కిషోర వికాసం పై సభ్యులకు బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. వేసవి తరగతులపై ఇచ్చిన శిక్షణ కమిటీ సభ్యులకు చాలా ఉపయోగపడుతుందని గంట్యాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి డి.ఉమాభారతి అన్నారు. ఈ శిక్షణ మే 2 నుండి జూన్ 10 వరకు వారంలో రెండు రోజులు పాటు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఒ తులసినాథ్, బొండపల్లి, దేవుపల్లి వైద్యాదికారులు, ఎపిఎం కె.పెంటంనాయుడు, సూపర్‌వైజర్లు, విఒఎలు, అంగన్వాడీలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి- బొబ్బిలి

బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి బుధవారం అప్పయ్యపేట, మహారాణిపేట, గొల్లవీధి, ఫుల్‌బాగ్, మార్కెట్ ఏరియా, మేదరబంద రోడ్డు, జయప్రకాష్ స్కూల్ రోడ్డు ప్రాంతాలలో పర్యటించారు. మంగళవారం కురిసిన అకాల వర్షానికి జలమయమైన ప్రాంతాలను పరిశీలించి త్వరితగతిన శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు. అప్పయ్యపేట శ్మశాన వాటికలో ఇటీవల నిర్మించిన ఎప్రోచ్ రోడ్‌ను పరిశీలించి, ప్రహరీ గోడను నిర్మించడానికి అంచనాలు తయారు చేయాల్సిందిగా మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్‌కు ఆదేశించారు. మహారాణిపేట, గొల్లవీధి, ఫూల్‌బాగ్ ఏరియాలలో శానిటేషన్‌ను పరిశీలించారు. నూతనంగా చేపట్టిన పైప్‌లైన్ పనులను పరిశీలించి మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్‌కు సూచనలు జారీ చేశారు. గొల్లపల్లి గ్రామదేవత పండగను పురస్కరించుకొని రథం తిరుగు ప్రాంతాలలో చేపట్టవలసిన మరమ్మత్తులు, శానిటేషన్ పనుల గురించి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో చర్చించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.



కాలువలో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

కాలువలలో పేరుకుపోయిన చెత్త తొలగింపు

స్థానిక రాజా కళాశాల రోడ్డు కాలువలో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తొలగించారు. పట్టణంలో మంగళవారం రాత్రి వర్షం కురవడంతో కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు సక్రమంగా ప్రవహించడం లేదు. దీంతో శానిటరీ సెక్రటరీ సత్యవతి, సిబ్బంది స్పందించి కాలువలలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. దీంతో నీరు సక్రమంగా ప్రవహించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్‌బిఎస్ జిల్లా అధ్యక్షులుగా కాళ్లకూరి

ప్రజాశక్తి- విజయనగరం



రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన (ఆర్‌బిఎస్) విజయనగరం జిల్లా అధ్యక్షులుగా గుర్ల మండలానికి చెందిన కాళ్లకూరి వెంకటరామకృష్ణ వేణుగోపాల్‌రావును ఆర్‌బిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య పర్యవేక్షణలో ఆర్‌బిఎస్ జాతీయ అధ్యక్షులు జంధ్యాల బుచ్చిబాబు నియమించారు. ఆర్‌బిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భోగాపురపు వాయునందన శర్మ జిల్లా అధ్యక్షులుగా వేణుగోపాల్‌రావును ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఆర్‌బిఎస్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక భాద్యతలు అప్పజెప్పిన వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి ఆనంద సూర్యకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరిన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని చెప్పారు. బ్రాహ్మణులకు మేలు జరిగిందంటే ఆర్‌బిఎస్‌యే కారణమని జిల్లా బ్రాహ్మణ్యం గుర్తించాలని తెలిపారు. గతంలో ఎండోమెంట్, బ్రాహ్మణ కార్పొరేషన్ సంయుక్తంగా పనిచేసేవని అప్పుడు బ్రాహ్మణులకు అనేక సంక్షేమ పథకాలు అతి ఎక్కువ మందికి అందెవని గుర్తు చేశారు. గతంలో మాదిరిగానే ఎండోమెంట్‌తో కలిసి బ్రాహ్మణ కార్పొరేషన్ పనిచేసే విధంగా వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి పాత విధానాన్ని కొనసాగించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రావును పలువురు అభినందించారు.

వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చీపురుపల్లి

ఈ నెల 3వ తేది నుండి జరగనున్న సుపథ వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగద్గురు పీఠం సభ్యులు మిరియాల కృష్ణారావు, సిహెచ్ శ్రీనివాసరావులు తెలిపారు. చీపురుపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం నుంచి ఒక నెల రోజులు పాటు ఉచిత జ్ఞాన శిక్షణా శిబిరం ప్రారంభిస్తామన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం యోగా, నైతిక విలువలు, పద్యపఠనం, శ్లోక పఠనం, దేశభక్తి గేయాలు, వ్యాసరచన, ప్రశ్నోత్తర రామాయణం, క్విజ్, చిత్రలేఖనం, వేద గణితం వంటి అంశాలలో నిష్ణాతులైన నిపుణులచే బోధిస్తామన్నారు. సుపథ స్వచ్ఛంద సేవా సంఘం, విజయనగరం వ్యవస్థాపకులు యువిఎయన్ రాజు, అధ్యక్షులు ఏ.శ్రీహరిశర్మ సౌజన్యంతో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఉచితంగా మెటీరియల్అందిస్తామని, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరూ పాల్గొనవచ్చని, ఎటువంటి రుసుమూ లేకుండా ఉచితంగా శిక్షణ ఇస్తామని చెప్పారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

బండి ప్రభకు చెట్లు గుర్తింపు

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని వల్లంపూడిలో జూన్ 20 జరగనున్న పైడితల్లమ్మ పండగ సందర్భంగా బండి ప్రభకు చెట్లను బుధవారం గుర్తించారు. బండి ప్రభ ఆనవాయితీగా పూర్వం నుండి వచ్చిన ఆచారం మేరకు తయారు చేయడానికి వేపాడ గ్రామంలో కె.శ్రీను తోటలో రెండు చెట్లు గుర్తించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు భాజాభజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - వంగర

మండలంలో బుధవారం వేకువ జామున వీచిన భారీ గాలి వర్షానికి స్థానిక మండల కేంద్రం స్టేట్ బ్యాంకు వద్ద విద్యుత్ స్తంభం నేలకూలింది. ఆ సమయంలో విద్యుత్తు లేకపోవడంతో పాటు ఆ ప్రాంతంలో ఆ సమయాన జనసంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. బుధవారం ఓ మోస్తారు వర్షం కురవడం రోజంతా చిరుజల్లులు పడడంతో వాతావరణంచల్లబడింది.

సిహెచ్‌సిలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభం

ప్రజాశక్తి - భోగాపురం

మండలంలోని సుందరపేట సామాజిక ఆసుపత్రిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఆపరేషన్ థియేటర్‌ను ఎమ్మెల్యే లోకం మాధవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయడం వల్ల అన్ని రకాల శస్త్ర చికిత్సలకు అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సింహాచలంలో జరిగిన ఘటన చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటరమణ, నాయకులు మట్టా అయ్యప్ప రెడ్డి, పలంట్ల జగదీష్, వందనాల రమణ, పల్ల రాంబాబు, బొల్లు త్రినాథ్, కొండపు రాధాకృష్ణారెడ్డి, కర్రోతు శ్రీనివాసరావు, దల్లి శ్రీను, వైద్య సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.



థియేటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవి

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా సన్యాసిరావు

ప్రజాశక్తి- శృంగవరపుకోట

విజయనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాలు మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం విద్యాసాగర్ పట్టణానికి చెందిన సన్యాసిరావు (నానాజీ)ను నియమించినట్లు బుధవారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సన్యాసిరావు నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

'ప్రతి ఇంట్లో అంబేద్కర్ చిత్రపటం ఉండాలి'

ప్రజాశక్తి - చీపురుపల్లి

ప్రతీ దళిత కుటుంబం తన ఇంటిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచుకోవాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోగిస రామకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం చీపురుపల్లిలో జరిగిన మాలమహానాడు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీపుపల్లి పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు నాయకులు కార్యకర్తలతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల పట్ల నాడు ఉన్న వివక్షతను రూపు మామేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. అంటరాని తనం గురించి అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపో తుందని చెప్పారు. ఎస్‌సిలను కేటగిరీ వారీగా వర్గీకరించడం దారుణమన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ మాలమహానాడు అధ్యక్షురాలుగా సబ్బి సోనియాను నియమించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి చీడి రామ కృష్ణ, జిల్లా కార్యదర్శులు దేవర సంతోష్, లోగిస లక్ష్మణరావు, లోగిస సురేష్, జిల్లా కార్య వర్గ సభ్యులు అక్కివరపు రాజు, దమరసింగి రామారావు, కెవిఆర్ సత్యన్నారాయణ, కక్కి భీమరాజు, సబ్బి త్రినాధ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లోగిశ రామకృష్ణ

ప్రజాశక్తి


మేడే ప్రత్యేక అనుబంధం

12 పేజీలు | విజయనగరం, పార్వతీపురం మన్యం | గురువారం 1-5-2025

స్వేచ్ఛా వెలుగుల దిక్సూచి.. మేడే



ప్రజాశక్తి –విజయనగరం డెస్క్

మేడే.. ఇది ఒక మహత్తర పోరాటం సాగించిన రోజు. ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు. అలాగే ఓ అరుణతార జన్మించిన రోజు కూడా. 18వ శతాబ్దంలోనే యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా పారిశ్రామికీకరణను ప్రారంభించిన పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు.. శ్రామిక ప్రజల శ్రమశక్తిని నిలువెల్లా దోచుకున్నారు. శ్రామికులకు అమానుష శిక్షలు వేయడం.. చివరకు కొట్టి చంపడం వరకూ క్రూరాతి క్రూరంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో 1886 మే దినోత్సవాన అమెరికా దేశం చికాగో నగరంలోని హే మార్కెట్‌లో.. సమ్మెచేస్తున్న నలుగురు కార్మిక నేతలను కాల్చి చంపిన పెట్టుబడిదారులు అంతటితోనే ఊరుకోలేదు. మే 4వ తేదీన మరో నలుగురు కార్మికులను కోర్టులో విచారించి ఆ మరుసటి సంవత్సరం నవంబర్ 11న నిర్దాక్షిణ్యంగా ఉరివేసి చంపారు. ఈ ఘటనల నుంచి ఆవిర్భవించిందే శ్రమజీవుల స్వేచ్ఛా సంకేతమైన అరుణ పతాకం. అదే నేటికీ దోపిడీకి గురవుతున్న శ్రామిక ప్రజలకూ, కార్మికులకూ వెలుగు దిక్సూచిగా ఉంది. అలాగే కార్మిక చైతన్యానికి ప్రతీకమైన మే దినోత్సవం రోజునే (1913 మే 1న) జన్మించిన పుచ్చలపల్లి సుందరయ్య భారతదేశ కార్మికవర్గ పార్టీ మహానేత. ఆయన జయంతిని దేశ వ్యాప్తంగా శ్రామిక ప్రజలు, కార్మికులు జరుపుకుంటూ మేడే స్ఫూర్తితో పొందుతున్నారు.

విశ్వ కార్మికులకు హక్కుల (మిగతా..2లో)

స్వేచ్ఛా వెలుగుల దిక్సూచి.. మేడే

(మొదటి పేజీ తరువాయి)

రెక్కలు తొడిగిన మహా పర్వదినం మేడే పండగొచ్చింది. రాతిలో, గోతిలో పనిలో, గనిలో కర్మాగారాల్లో, యంత్రాల్లో యంత్రమై చెమట చుక్కల ప్రవాహమైన దేహాలతో డొక్కలెండిన బడుగు శ్రామికులు తరతరాల పనిగంటల దోపిడీపై గళమెత్తి గర్జించి, హోరున సాగించిన పోరును స్ఫురణకు తెస్తూ.. పండగొచ్చింది. ఆనాడు పెట్టుబడిదారీ దొరల దుర్నీతిని దునుమాడిన కార్మికులపై చికాగో నగరాన సాగిన మారణ కాండలో పారిన నెత్తుటేళ్లలో ఎత్తిన పిడికిలి.. ఎగిరిన ఎర్రెర్రని నెత్తుటి రుమాలే ఎర్రజెండాగా, హక్కుల పతాకగా రెపరెపలాడి విశ్వవీధిలో స్వేచ్ఛా ఊపిరిలూదిన ప్రపంచ కార్మికుల పండగ మేడే మళ్లీ వచ్చింది. తరాలు మారినా, కాలం పరుగిడినా మారని చరిత్ర.. కండలు కరిగించే బడుగుల గుండెలపైనే అడుగులు వేసి అంతస్తుల మేడలెక్కిన పెట్టుబడిదారుల చేతుల్లో నలిగిపోతున్న మానవ హక్కుల హననంపై మరో పోరు సాగాలనీ, నాటి కార్మికుల విప్లవ గర్జనను స్ఫురణకు తెస్తూ మేడే మహా దినం మళ్లీ వచ్చింది. నవ నాగరిక ఆధునిక యుగంలోనూ ఇంకోసారి హక్కుల కోసం ఘీంకార నాదం చేయక తప్పదని చాటుతూ ఉద్యమాలే నవ శకానికి ఊపిరి కావాలని పాఠాలు నేర్పుతూ మేడే పండగొచ్చింది.

ఆంధ్రాలో అరుణతార వెలసిందీ మేడే నాడే..

ఆంధ్రాలో అరుణతార వెలసింది మేడే నాడే. విప్లవానికి దేశంలో కమ్యూనిస్టు నూతన చరితకు ఊపిరిలూది, బానిస సంకెళ్ల తెగిన చప్పుళ్లను వినడం కోసమే ఆంధ్రాలో అరుణ తార విప్లవ శిఖరం పుచ్చలపల్లి సుందరయ్య జననమూ విశ్వ కార్మికులు హక్కుల పండగ చేసుకుంటున్న మేడే నాడే. ఈ రెండూ కాకతాళీయమే అయినా చరిత్రకు ఒక నూతన అధ్యాయమైంది. శ్రామికుల వెన్నుతట్టి వెన్నంటి నిలిచి హక్కుల కోసం విప్లవ నినాదం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య అడుగులు పీడిత తాడిత, బడుగుల గుండెల్లో జాతి చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచిపోయాయి. హక్కుల కోసం ఆయన సాగించిన పోరుబాటలో మిగిల్చిన అడుగు జాడలే నేటి పోరాటాలకు వెలుగు దివ్వెలుగా ఉన్నాయి.

పుచ్చలపల్లి.. విప్లవ వెలుగులు చల్లి..

ఆధునిక భారతదేశ చరిత్రలో ఓ నవనవోన్మేష చరిత్రకూ నవశకానికి, నూతన పంథాకు ప్రాణం పోసిన ధీరోదాత్తుడు పుచ్చలపల్లి సుందరయ్య. జీవితమంతా పోరాటాలతోనే గడిపి ఎందరెందరో జీవితాలలో వెలుగులు చల్లి, అడుగుజాడలను మిగిల్చిన పుచ్చలపల్లి అడుగుజాడలివీ..

పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా అలగాని పాడులోని ఓ ఉన్నత కుటుంబంలో మేడే నాడు జన్మించారు. ఆయన తన ప్రాథమిక విద్యను చెంగల్పట్టు జిల్లా తిరువళ్లూరులోనూ, సెకండరీ విద్య ఏలూరు, మద్రాసు, రాజమండ్రిలలోనూ పూర్తిచేశారు. కళాశాల విద్యను మద్రాసు, బెంగుళూరులలో పూర్తి చేశారు. చిన్నతనంలోనే తమ గ్రామానికి బయటి ప్రాంతం నుంచి సరకులు తీసుకెళ్లి పేద వర్గాలకు అందించే త్యాగ నిరతి సుందరయ్య సొంతం. ఆయన తమ ఇంటిలో పనిచేసేవారి కనీస వేతనాల కోసం తన కుటుంబంపైనే పోరుబాట పట్టారు. మద్రాసులో విద్యాభ్యాసం చేసే సమయంలోనే ఆయన జీవితంలో పోరాటాలకు అంకురార్పణ జరిగింది. 1928లో సైమన్ కమిషన్ బహిష్కరణోద్యమంలో తనదైన పాత్రను పోషించారు. 1930లో మద్రాసులో జరిగిన ఓ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించారు. అదే ఏడాదిలో పుచ్చలపల్లి సుందరయ్య తన విద్యాభ్యాసానికి స్వస్తి పలికి ఉద్యమాలకు పూర్తిస్థాయిలో అంకితమయ్యారు. మద్రాసు నుంచి ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఇందుకుగాను ఆయనకు భీమవరం సబ్‌డివిజన్ న్యాయమూర్తి రెండేళ్ల జైలు శిక్ష విధించారు. అప్పటికి ఆయన మైనర్ కావడంతో రాజమండ్రి, తాంజావూరు, తిరవళ్లూరులోని బోస్టన్ స్కూళ్లల్లో ఉంచారు. 1931లో ఆయనకు కమ్యూనిస్టు పార్టీని స్థాపించేందుకు వచ్చిన మీరట్ కేసులో ముద్దాయిగా ఉన్న హమీద్ హైదర్ ఖాన్‌తో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచే ఆయన కొందరి మద్దతుతో దక్షిణాదిలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించేందుకు ప్రణాళికలు రచించారు. 1934లో ఆయన రాష్ట్రంలో తొలిసారిగా కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. 1936-37 మధ్య ఆయన కొన్ని నెలల పాటు జైలులో నిర్బంధానికి గురయ్యారు. 1939 సెప్టెంబరు నుంచి 1942 జులై వరకు యుద్ధ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తూ అజ్ఞాతవాసం గడిపారు. 1946లోనూ ఆయన నెలరోజుల పాటు జైలులో ఉన్నారు. ఆ తరువాత ఆయన 1946-52 కాలంలో చరిత్రలో నిలిచిపోయిన నిజాం నవాబుల వ్యతిరేక ఉద్యమం తెలంగాణా సాయుధ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కాలంలో అత్యధిక శాతం ఆయన అజ్ఞాతంలోనే గడిపారు. 1952 తొలి పార్లమెంటులో ఆయన రాజ్యసభ ప్రతిపక్ష నాయకునిగా పనిచేశారు.

1962-63లో ఆయనను ప్రభుత్వ డిటెయిన్ చేసింది. 1964లో ఆయన కమ్యూనిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చారు. అదే ఏడాదిలో కలకత్తాలో సిపిఎం ఆవిర్భావాన్ని ప్రకటించారు. అప్పటి నుంచి ఆయన 13 సంవత్సరాల పాటు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహించారు. ప్రభుత్వం మరలా ఆయనను రెండేళ్లపాటు డిటెయిన్ చేసి జైలులో ఉంచింది. 1975 నుంచి 77 వరకు ఆయన అజ్ఞాతవాసంలో ఉండే పార్టీ కార్యకలాపాలను నిర్వహించారు. 1978లో ఆయన తిరిగి గన్నవరం నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 1980లో ఆయన రాష్ట్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిలపక్ష ఉద్యమాలకు ప్రేరణ కలిగించారు. 1982లో ఆయన నేతృత్వంలోనే విజయవాడ నగరంలో సిపిఎం అఖిల భారత మహాసభలు జరిగాయి. 1985 మే 19న దేశంలో విప్లవ వెలుగులు వెలిగించిన పుచ్చలపల్లి సుందరయ్య అమరులయ్యారు.

శ్రమదోపిడీని ఎదురించాలి

సిఐటియు విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని



ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

పని భద్రత, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికవర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. పాలక పార్టీలు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాల్లో భాగంగా 4 కోడ్‌లుగా మార్పుచేసి హక్కులకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. వీటిని తిప్పికొట్టేందుకు కార్మికవర్గమంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. మేడే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. గడిచిన కొన్ని దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానాల వల్ల మన జిల్లాలో పరిశ్రమలు మూతపడ్డాయని, గడిచిన ఐదేళ్లలో లచ్చయ్యపేట సుగర్ ఫ్యాక్టరీ, కో-ఆపరేటివ్ రంగంలోని భీమసింగి ఫ్యాక్టరీ మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో, వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని, ప్రస్తుతం వారంతా సెక్యూరిటీ గార్డులు, ఇతర రోజువారి పనులు చేసుకుంటూ కుటుంబాలను నెట్టుకురావడం కష్టతరంగా మారిందని తెలిపారు. కొంతమంది ఆయా పనులు కూడా చేయలేకపోతున్నారని, ఇంకొన్ని కుటుంబాలు వలసపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. స్థానిక మాంగనీస్ గనులను స్థానిక పరిశ్రమలకు కేటాయించకపోవడం, విద్యుత్ రాయితీలు కల్పించకపోవడంతో జిల్లాలోని గరివిడి ఫేకర్ సహా ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు ఒడిదొడుకుల మధ్య నడుస్తున్నాయన్నారు. ఆయా ఫ్యాక్టరీల్లో ఉత్పత్తి తగ్గించడం వల్ల కూడా ఎన్నో కుటుంబాలవారు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధి కార్మికులకు పనికి తగ్గవేతనం ఇవ్వడం లేదని, అడిగిన వెంటనే పని కూడా కల్పించడం లేదని చెప్పారు. జిల్లాలో సుమారు రూ.70కోట్ల వరకు వేతన బకాయి కూడా ఉందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అందువల్లే ఏటా బడ్జెట్ తగ్గించడంతోపాటు ఇటువంటి సమస్యలను సృష్టిస్తోందని వివరించారు. చీపురుపల్లి మండలం కర్లాంలో కోళ్ల పరిశ్రమ, కొత్తవలసలో జిందాల్ యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలు కూడా జీవనోపాధిని దెబ్బతీశాయని గుర్తుచేశారు. వీరితోపాటు ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు పనికి తగ్గవేతనం ఇవ్వడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కార్మికవర్గాన్ని ఐక్యం చేసి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలు, యాజమాన్యాల నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా సిఐటియు అండతో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వివరించారు. ఎర్రజెండా కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు.

కార్పొరేట్ల తొత్తు బిజెపి ప్రభుత్వం




ప్రజాశక్తి - పార్వతీపురం

దేశంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు తొత్తుగా వ్యవహరిస్తోంది. కార్మిక చట్టాలను కాలరాస్తోంది. కార్మికుల హక్కులను, గ్రామీణ కార్మికుల భద్రతను పూర్తిగా విస్మరించింది. కార్పొరేట్ ప్రయోజనాలే పరమావధిగా ముందుకెళుతోంది. బ్రిటీష్ కాలం నుంచి అమల్లో ఉన్న కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చింది. ఇవి కార్మికులను కట్టుబానిసలుగా మార్చేలా ఉన్నారు. దేశంలో గ్రామీణ కార్మికులకు సమగ్ర శాసనం చేయాలని రాజ్యాంగంలో వున్నా తుంగలో తొక్కింది. 2014లో అధికారంలోకి వచ్చే ముందు గ్రామీణ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకొస్తామని బిజెపి చెప్పింది. ఈ హామీ ని ఇప్పటికీ అమలు చేయడం లేదు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది. దీనిపై ఆధారపడే వ్యవసాయ కార్మికులకు కనీస భద్రత లేదు. ఉపాధి హామీ చట్టం కింద చేపట్టిన పనుల్లో 90 శాతం మట్టిపనులే చేయాల్సి ఉంది. కానీ మోడీ ప్రభుత్వం మట్టి పనులు 60శాతానికి కుదించింది. మిగిలిన 40 శాతం పనులను మెటీరియల్ కాంపొనెంట్ కింద చేపడుతోంది. దేశంలో ఉపాధి హామీ చట్టానికి మోడీ ప్రభుత్వం రూ.80వేల కోట్లు కేటాయించింది. దీంలో 40శాతం మెటీరియల్ కాంపొనెంట్‌కు పోతే మిగిలిన 60శాతం నిధులు వ్యవసాయ కార్మికులకు సరిపడని పరిస్థితి. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బిజెపి విధానాలను ఎండగడుతూ మేడే స్ఫూర్తితో దేశంలో ఉన్న కార్మికులు, వ్యవసాయ కూలీలు పోరాటాలకు సిద్ధం కావాలి.

- కొల్లి గంగునాయుడు, ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ కార్మికసంఘం, పార్వతీపురం మన్యం జిల్లా

హక్కుల కోసం ఉద్యమం

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి



ప్రజాశక్తి - విజయనగరం టౌన్

మేడే స్ఫూర్తితో కార్మికవర్గం హక్కుల కోసం ఉద్యమించనున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి తెలిపారు. మేడే సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

పోరాడి సాధించుకున్న హక్కులను నేడు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కాలరాస్తోంది. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి, కార్మిక కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను రోడ్డున పడేసే విధానాలు మోడీ ప్రభుత్వం అమలు చేస్తుంది. అనేక శతాబ్దాల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన శ్రామికవర్గం 1886 మే 1న 8 గంటల పని దినంగా సాధించుకున్న ఈ హక్కును కార్పొరేట్ల గుప్పెట్లోకి నెట్టివేస్తున్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి 4 లేబర్ కోడ్లను తెచ్చింది. సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తుంది. దీనికి తోడు మత విద్వేషాలతో ప్రజలను చీల్చుతుంది. శ్రామిక మహిళలు శ్రమదోపిడీకి గురవుతున్నారు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. మే డే అందించిన కార్మికవర్గ పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తాం.

ఉపాధి హామీని సక్రమంగా అమలు చేయాలి

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం విజయనగరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, అప్పారావు





ప్రజాశక్తి-శృంగవరపుకోట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాస్, గాడి అప్పారావు ఆందోళన వ్యక్తంచేశారు. మేడే సందర్భంగా ప్రజాశక్తితో వారు మాట్లాడారు. వివరాలు వారి మాటల్లోనే..

ఉపాధి హామీ చట్టం ద్వారా లక్షలాది పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేతన దినాలను తగ్గించి, నిధులను వేరే కార్యక్రమాలకు మళ్లించి నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఫలితంగా జిల్లాలో మూడు నెలలుగా కూలీలకు వేతనాలు చెల్లించలేదు. వామపక్షాలు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయి. సంబంధిత అధికారులు సాఫ్ట్‌వేర్‌లో మార్పులు తీసుకొచ్చి రెండు పూటలా పని పద్ధతిని తీసుకొచ్చారు. దీనివల్ల ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

2024 -25 ఆర్థిక సంవత్సరంలో 1.81కోట్ల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 1.70కోట్ల పనిదినాలు మాత్రమే కల్పించారు. 2023-24లో 2.10కోట్ల పని దినాలు లక్ష్యానికి 2.18 కోట్ల పనిదినాలు కల్పించగా, 2022-23లో 1.86 కోట్ల పనిదినాలకుగాను 1.95కోట్ల పనిదినాలు కల్పించారు. అంతకు ముందు ఉమ్మడి విజయనగరం జిల్లాలోనూ లక్ష్యానికి మించి పనులు కల్పించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఉపాధి పనులకు ఇంతటి అవసరం, ఆదరణ ఉన్న మన జిల్లాలో ఈ ఏడాది 11కోట్ల పనిదినాలు తగ్గిపోవడం బాధాకరం.

పని కల్పనలో 1 లేదా 2వ స్థానంలో ఉండే జిల్లా ప్రస్తుతం 7వ స్థానంలోకి వెళ్లింది. మరోవైపు ప్రభుత్వం లెక్కల ప్రకారం రోజువారీ వేతనం రూ.307 అందాల్సివుండగా, జిల్లా సరాసరి వేతనం రూ.172.2కు పడిపోయింది. 2024-25లో సరాసరి వేతనం రూ.226.15 చొప్పున అందాయి. తాజా లెక్కల ప్రకారం గతేడాదితో పోలిస్తే రూ.54 తగ్గినట్టు లెక్క. మూడేళ్ల క్రితం వరకు విజయనగరం జిల్లాలో అంతర్భాగంగా వున్న పార్వతీపురం మన్యం జిల్లా వేతనం కూడా ప్రస్తుతం రూ.260గా ఉంది. ఇది కూడా కష్టానికి తగిన ఫలితం కాదంటూ ఉపాధి కూలీలు గగ్గోలు పెడుతున్న తరుణంలో విజయనగరం జిల్లాలో రూ.172కు పడిపోవడం ఇక్కడి కూలీలను కలవర పెడుతోంది.

మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో అంటకాగుతూ ఉపాధి పనులను కూలీలకు దూరం చేసే విధానాలను అవలంభిస్తోంది. ఉపాధి చట్టాన్ని పటిష్టం చేసి బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఒక్కపూటే పనులు నిర్వహించాలి. 200 రోజులు పని కల్పించి, రోజు కూలి రూ.600 ఇవ్వాలి. కూలీలకు పనిరోజులతో పాటు వేతనం తక్కువ అవడంతో వలసలు పెరుగుతున్నాయి. మండుటెండలో రెండు పూటలా చేస్తున్నా వారికి కనీస సౌకర్యాలు లేవు. తాగునీరు, వేసవి అలవెన్స్‌లు రద్దు చేశారు. వీటన్నింటినీ పునరుద్ధరించాలి.

సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- పార్వతీపురం




మే డే స్ఫూర్తితో వచ్చేనెల 20న జరుగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి. 1886లో చికాగో నగరంలో కార్మికులు పనిగంటల తగ్గింప, హక్కుల కోసం పోరాడిన నేపథ్యంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఆ పోరాటానికి తలొగ్గిన పెట్టుబడిదారీ వర్గం పని గంటలు తగ్గింపు, ఇతర హక్కులు అమలుకు ముందుకొచ్చింది. అదే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ కార్మికులారా ఏకంకండి అన్న నినాదంతో కార్మికుల దినోత్సవాన్ని మే1న జరుపుకుంటున్నాం. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మేడే స్ఫూర్తిని దెబ్బతీసి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు. ఇఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత లేవు. లేబర్ కోడ్ చట్టాలు అమలయితే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారు. జీతభత్యాలపై బేరమాడే హక్కు, సమ్మె చేసే హక్కు, కోల్పోతారు. వారానికి 90 గంటలు పనిచేయాలని, ఆదివారం కూడా సెలవు ఉండకూడదని కార్పొరేట్ సంస్థల అధినేతలు బహిరంగంగా ప్రకటించారు. లేబర్ కోడ్లు అమలైతే కార్మికుల పరిస్థితి దయనీయంగా మారుతుంది. అందువల్ల మే 20న మేడే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల పర్మినెంట్ కార్మికులు, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ వర్కర్స్, క్యాజువల్ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు కనీస వేతనాలు లేక కార్మిక చట్టాలు అమలు కాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .కావున కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో మే 20 సమ్మెను జయప్రదం చేయాలల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డి.రమణారావు, వై.మన్మధరావు,సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పార్వతీపురం మన్యం జిల్లా.

కార్మికుల సమిష్టి కృషితోనే అభివృద్ధి

ఆర్‌టిసి ఎస్.కోట డిపో మేనేజర్ కె.రమేష్

ప్రజాశక్తి-శృంగవరపుకోట



ఆర్‌టిసి కార్మికుల సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్‌టిసి శృంగవరపుకోట డిపో మేనేజర్ కె.రమేష్ అన్నారు. మేడే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ఆర్‌టిసి శృంగవరపుకోట డిపో పరిధిలో 90 మంది డ్రైవర్లు, 80 మంది కండక్టర్లు ఉన్నారు. మొత్తంగా 200 మంది రెగ్యులర్ కార్మికులు, 60 మంది అవుట్ సోర్సింగ్, 25 మంది ఆల్‌కాల్ డ్రైవర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. డిపో పరిధిలో 49 బస్సులు ఉన్నాయి. ఇవి ప్రతిరోజూ 45 షెడ్యూల్ ఆపరేటర్లుగా దాదాపు పది రూట్లలో నడుస్తున్నాయి. రోజుకు ఐదారు వేల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. తద్వారా ప్రతిరోజూ ఎస్.కోట డిపోకు సుమారు రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షల మధ్య ఆదాయం సమకూరుతోంది. ఆర్టీసీ హెడాఫీస్ ఎబిఐతో చేసుకున్న ఒప్పందం వల్ల ఆర్‌టిసి కార్మికుడు ప్రమాదవశాస్తూ మరణిస్తే కోటి 5 లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందజేయనున్నారు. సీజనల్ వ్యాధులు, రోగాల బారిన పడితే విజయనగరం ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలోని డిస్పెన్సరీలో ఉచిత వైద్యంతోపాటు మందులు కూడా అందిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సేవలకు తిరుమల మెడికవర్ హాస్పిటల్‌లో వైద్య సదుపాయాలు కూడా కల్పిస్తున్నారు. డిపో పరిధిలోని కార్మిక యూనియన్ల ద్వారా కూడా కార్మికులు డిపో అభివృద్ధికి సహకరిస్తున్నారు.

ఆశావర్కర్ల హక్కుల కోసం ఉద్యమం

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్



ఆశావర్కర్ల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి కోరారు. మేడే సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

20 ఏళ్ల నుంచి ఆశా వర్కర్స్ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కనీస వేతనాలు లేవు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవు. ప్రభుత్వ సెలవులు లేవు. పని భారం మాత్రం పెరిగింది. అనేకమంది గుండె పోటుతో చనిపోతున్నారు. గత ప్రభుత్వం హయాంలో 2023లో డిసెంబర్ 12, 13 తేదీల్లో కలెక్టరేట్ వద్ద రెండు రోజులు రాత్రి, పగలు ఉండి నిరసన తెలి యజేశాం. 2024 ఫిబ్రవరి 8న విజయవాడలో ధర్నా చేశాం. 9వ తేదీన గత ప్రభుత్వ అధికారులు చర్చలు ఏర్పాటు చేసి మినిట్స్ కాపీ కూడా ఇచ్చారు. ఇప్పటివరకు ఏమీ అమలు కాలేదు. 2025 మార్చి 6 విజయవాడలో ధర్నా చేశాం. ఐదో తేదీన కమిషనర్ చర్చలు జరిపారు. వేతనాలు పెంచాలని, ప్రభుత్వ సెలవులు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, తదితర డిమాండ్లను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. ఇంతవరకు ప్రభుత్వం నుంచి స్పందన లేదు. మే డే స్ఫూర్తితో ఆశాల హక్కుల సాధనకు పోరాటం చేస్తాం. లేబర్ కోడ్ల రద్దు కోసం, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మే 20న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో భాగస్వామ్యం అవుతున్నాం.

కార్మిక చట్టాలపై కేంద్రం దాడి

సిఐటియు విజయనగరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకరరావు, సురేష్




ప్రజాశక్తి-బొబ్బిలి

బ్రిటిష్ పాలనలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలపై కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోందని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి పి.శంకరరావు, కె.సురేష్ తెలిపారు. మే డే సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...

బ్రిటిష్ పాలకులు కార్మికుల శ్రమను దోపిడీ చేశారు. అప్పట్లో కార్మిక వర్గం పోరాడి 49 కార్మిక చట్టాలను సాధించింది. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులపై దాడి చేసి, 49 కార్మిక చట్టాలను రద్దు చేసి, యాజమాన్యాలకు అనుకూలంగా లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గం. బిఎన్ఎస్ చట్టం 111లో కార్మికుల హక్కుల కోసం ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు చేస్తే కార్మికులను జైల్లో పెట్టాలని చట్టం చేయడం ఎంత వరకు సబబు? పరిశ్రమలలో అనుకోని సంఘటనలు జరిగితే కార్మికుల సాక్ష్యం చెల్లదని, పోలీసులు చెప్పిందే చెల్లుతుందని చట్టంలో పొందుపరచడం దారుణం. ప్రశ్నించే కార్మికులపై రౌడీషీట్ ఓపెన్ చేసే హక్కు పోలీసులకు కల్పించడం అన్యాయం. పోరాటాలలో కార్మికులను అరెస్టు చేసి బేడీలతో కోర్టుకు తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వడం సబబు కాదు. సమ్మె హక్కుపై దాడి చేసేందుకు ఎస్మా చట్టాన్ని అమలు చేస్తున్నారు. కార్మికులకు, యాజమాన్యానికి మధ్య సమస్య పరిష్కారం కాకపోతే కార్మికులు సివిల్ కోర్టుకు వెళ్లే హక్కు లేదని చట్టం చేశారు.

వేతనాల కోడ్ ప్రకారం కనీస జాతీయ వేతనం రోజుకు రూ.178 నిర్ణయించారు. ఈ వేతనంతో ఎలా జీవిస్తారు. బోనస్ చట్టంలో గతంలో ఉన్న హక్కులను రద్దు చేయడం సరికాదు. మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేస్తాం.

అంగన్వాడీల సమస్యలపై ఐక్య పోరాటాలు

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సరళకుమారి, జి.జ్యోతిలక్ష్మి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్




అంగన్‌వాడీల సమస్యలపై ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తాం. కార్మికులు పోరాడి ఎనిమిది గంటల పనిగంటలు ఆ రోజుల్లో సాధించుకున్నారు. కానీ ఈ రోజు మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత 42 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడానికి పార్లమెంట్లో ఆమోదానికి పెట్టాలని ప్రయత్నం చేసింది. దీన్ని దేశవ్యాప్తంగా వ్యతిరేకించినప్పటికీ కరోనా నుంచి 8గంటలు పని అనేది పక్కకు పోయి 12 గంటలు, 16 గంటల వరకు కూడా కార్మికులు పనిచేస్తున్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు అమలైతే సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోతాం. ప్రధానంగా అంగన్వాడీ రంగంలోనే కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40శాతం రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించేవి. కానీ ఇప్పుడు బిజెపి కేంద్ర అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలకు జీతాలు పెంచకపోగా కేంద్ర ప్రభుత్వం 10శాతం బాధ్యత పడితే రాష్ట్ర ప్రభుత్వాలు 90 శాతం బాధ్యత పడుతున్నాయి. దీంతో బడ్జెట్లో కేటాయింపులు తగ్గుతున్నాయి. అంగన్వాడీలకు ఏ సమస్యలు పరిష్కారం చేయడం లేదన్నారు. 42 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన జీవోలన్నీ కూడా అంగన్వాడీలకు సర్వీస్ అయిన తర్వాత వచ్చినవే తప్పితే, సర్వీసులో ఉండగా పెరిగిన ధరలకు అనుగుణంగా పెరిగి నవి కాదు. జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నా పరిష్కారం కావడం లేదు. ముఖ్యంగా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. అంగనవాడీలో ఉండే వారి కుటుంబ సభ్యులకు కూడా పెన్షన్ గానీ, సంక్షేమ పథకాలు కానీ రావడం లేదు. దీన్ని మార్చి సంక్షేమ పథకాలు అమలు చేయాలి. గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి మనం డిమాండ్ చేస్తున్నా పరిష్కారం కావడం లేదు. దాన్ని వెంటనే పరిష్కరించాలి. బాల సంజీవని యాప్‌ను రద్దు చేయాలని, యాప్‌ల వల్ల పని భారం పెరిగింది. పనివారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మేడే స్ఫూర్తితో భవిష్యత్తులో అంగన్వాడీలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

మేడే స్ఫూర్తితో అంగన్వాడీల సమస్యలపై ఉద్యమాలు

ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ విజయనగరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పైడిరాజు, అనసూయ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్




అంగన్వాడీల సమస్యలపై ఐక్య పోరాటాలు చేస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పైడిరాజు, ఎస్.అనసూయ తెలిపారు. మేడే సందర్భంగా ప్రజాశక్తితో వారు మాట్లాడారు. ఆ వివరాలు వారి మాటల్లోనే..

కార్మికుల పోరాటం చేసి ఎనిమిది గంటల పని విధానం ఆ రోజుల్లో సాధించుకున్నారు. కానీ ఈ రోజు మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం కోసం ప్రయత్నించింది. దీనిని దేశ వ్యాప్తంగా వ్యతిరేకించినప్పటికీ కరోనా దగ్గర నుంచి ఎనిమిది గంటల పని విధానం పక్కకు పోయి, 12 గంటలు, 16 గంటల వరకు కూడా ఈరోజు కార్మికులు తెలియకుండానే పనిచేస్తున్నారు. నాలుగు లేబర్ కోడ్లు అమలైతే సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోతాం. ప్రధానంగా అంగన్వాడీ రంగంలో... గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 60 శాతం కేంద్ర ప్రభుత్వం బాధ్యత పడితే, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించేవి. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం ప్రభుత్వం అంగన్వాడీలకు జీతాలు పెంచలేదు. కేంద్ర ప్రభుత్వం 10 శాతం బాధ్యత పడితే, రాష్ట్ర ప్రభుత్వాలు 90 శాతం బాధ్యత పడుతున్నాయి. దీంతో బడ్జెట్లో కేటాయింపులు తగ్గుతున్నాయి. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయడం లేదు. 42 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన జిఒలు కూడా అంగన్వాడీలకు సర్వీస్ పూర్తయ్యాక వచ్చేవి తప్ప ప్రస్తుతం సర్వీసులో ఉండగా పెరిగిన ధరలకు అనుగుణంగా పెరిగినవి కాదు. జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నా పరిష్కారం కావడం లేదు. ముఖ్యంగా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. అంగన్వాడీల కుటుంబ సభ్యులకు కూడా పింఛన్లు కానీ, సంక్షేమ పథకాలు కానీ రావడం లేదు. సచివాలయంలో అంగన్వాడీల ఆధార నంబర్ ఎంటర్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులని చూపిస్తోంది. దానిని సవరించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు నుంచి అంగన్వాడీలు కోరుతున్నా పరిష్కారం కావడం లేదు. దాన్ని వెంటనే పరిష్కరించాలి. బాల సంజీవని యాప్ రద్దుచేయాలి. యాప్‌ల వల్ల పనిభారం పెరిగింది. పనిభారం తగ్గించాలని మేడే స్ఫూర్తితో భవిష్యత్తులో అంగన్వాడీలంతా ఐక్యంగా పోరాటం చేయాలి.

మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఎఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెహరా శంకరరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్



మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామని ఎఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెహరా శంకరరావు కోరారు. మేడే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

భారత కార్మిక వర్గం పోరాడి, బ్రిటిష్ వలస పాలకుల మెడలు వంచి సాధించుకున్న ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల చట్టం, బోనస్ చట్టాలకు తూట్లు పొడుస్తూ దేశ, విదేశీ పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను కారుచౌకగా దోచి పెట్టేందుకు కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతుల్లో వెట్టి చాకిరీ విధానం అమలవుతోంది.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలి.

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, ప్రజలకు ఇవే మా
మేడే శుభాకాంక్షలు
భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)
సంతకవిటి మండల కమిటీ సభ్యులు
గురుగుబెల్లి నారాయణరావు, యాగాటి ఆనందరావు
బొడ్డేపల్లి వెంకటరావు, కొంచాడ నారాయణరావు
పోలాకి సంతోష్ కుమార్, అధికారల ఈశ్వరరావు
బాడిత భైరాగేశ్వర రావు



కొయ్యాన ఆశిరప్పడు
అధ్యక్షులు,
భవన నిర్మాణ కార్మిక సంఘం,
సంతకవిటి మండలం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మేడే శుభాకాంక్షలు



ఎం.ఆదినారాయణ
ఎస్‌టిఓ
జిల్లా అధ్యక్షులు, ఎపి ట్రెజరీస్ అకౌంట్స్ మరియు సర్వీసెస్ అసోసియేషన్, విజయనగరం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు..
మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు



టెక్కలి ధర్మారావు
జనరల్ సెక్రటరీ,
ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్
పార్వతీపురం బేస్ యూనిట్, సాలూరు





మేడే శుభాకాంక్షలు
ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజలకు మేడే శుభాకాంక్షలు



కనిశెట్టి ఈశ్వరరావు
సి.హెచ్.సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్
వెంకటరమణపేట, ఎస్.కోట మండలం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
సమ సమాజ స్థాపన కోసం...
నవ సమాజ నిర్మాణం కోసం...
సమకాలీన సమస్యల
పరిష్కారం కోసం...
మనమంతా చేతులు కలుపుదాం..
కార్మిక, కర్షక సోదరులకు
మేడే శుభాకాంక్షలు



ఎల్.శాంతమ్మ
జిల్లా అధ్యక్షులు



బి.సుధారాణి
జిల్లా ప్రధాన కార్యదర్శి

ఎ.పి.ఆశావర్కర్స్ యూనియన్
విజయనగరం జిల్లా కమిటీ

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలకు ఇవే మా
మేడే శుభాకాంక్షలు

గ్రూప్ సి అధ్యక్షులు :
కా॥ పి.శ్రీనివాసరావు (కంట్ల)
కార్యదర్శి :
కా॥ వి.శ్రీనివాసరావు
కోశాధికారి :
కా॥ ఎన్.ప్రసాదరావు
సహాయ కార్యదర్శి :
కా॥ ఎన్.పైడిరాజు
రాష్ట్ర ఉపాధ్యక్షులు
కా॥ వి. రుద్రప్రతాప్

పోస్ట్‌మేన్ & MTS
అధ్యక్షులు :
కా॥ వి.గోవిందరావు
కార్యదర్శి :
కా॥ కె.ఈశ్వరరావు
కోశాధికారి :
కా॥ పి.పృథ్వీరాజ్
సహాయ కార్యదర్శి :
కా॥ జి.రవికుమార్
రాష్ట్ర సహాయ ఆర్గనైజింగ్ సెక్రటరీ
కా॥ బి.కిరణ్‌కుమార్

AIGDSU
అధ్యక్షులు
కా॥ ఎ.అప్పారావు
కార్యదర్శి :
కా॥ వి.గణపతిరావు
రాష్ట్ర మాజీ అధ్యక్షులు
కా॥ ఎ.వెంటపాపయ్య

అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘాలు
విజయనగరం డివిజన్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు, నాయకులకు, అధికారులకు, ఎపిఎస్ ఆర్టీసి సిబ్బందికి
మేడే శుభాకాంక్షలు
APPTD
(APSRTC)
STAFF & WORKERS
FEDERATION
VIZIANAGARAM DEPOT
COMMITTEE

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు
HAPPY LABOUR DAY
లావేటి ఉమామహేశ్వరరావు
ఎఇ, గృహనిర్మాణ శాఖ
మరియు సిబ్బంది, గృహనిర్మాణ శాఖ,
జియ్యమ్మవలస మండలం - పార్వతీపురం మన్యం జిల్లా

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడదాం.
స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ అడ్డుకుందాం.
లేబర్ కోడ్‌లు రద్దుచేసిన వరకు పోరాడుదాం.
శ్రమ జీవుల జీవన వికాసానికి,
నయవంచ పాలన పీడ విముక్తికి
రండి కలిసి నడుద్దాం....
మేడే స్ఫూర్తితో
ఉద్యమాలకు
పునరంకితమవుదాం....



పి.శంకరరావు
జిల్లా అధ్యక్షులు



కాకి సురేష్
జిల్లా ప్రధాన కార్యదర్శి

సి.ఐ.టి.యు. జిల్లా కమిటి
విజయనగరం జిల్లా

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు
అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ యూనియన్
కొమరాడ సెక్టార్ లీడర్స్, ఐసిడిఎస్ - పార్వతీపురం మన్యం జిల్లా

ఉపాధికి తూట్లు... వేతనదారులకు పాట్లు

- తగ్గిపోయిన వేతనాలు
- పని కల్పనలో వెనుకబాటు
- నీరు, నీడా కరువే
- పెరిగిన పని ఒత్తిడి
- మూడున్నర నెలలుగా వేతన బకాయిలు
- పోరాటమే పరిష్కార మార్గం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి



మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టానికి జిల్లాలో తూట్లు పడుతున్నాయి. పని దినాలు తగ్గిపోవడం, చేసిన పనికి సకాలంలో చెల్లింపులు లేకపోవడం, పని ప్రదేశంలో నీరు, నీడ వంటి సదుపాయాల కల్పన వంటివాటిని విస్మరించడంతో వేతనదారులకు కష్టాలు మొదలయ్యాయి. కమ్యూనిస్టుల ఒత్తిడితో 2005లో ఈ ఉపాధి హామీ చట్టం ఏర్పడిన సంగతి తెలిసిందే. 11ఏళ్ల క్రితం బిజెపి అధికారంలోకి వచ్చాక ఈ చట్టాన్ని మరింతగా దిగజార్చింది. క్రమంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించింది. ఈ ప్రభావం మన జిల్లాపైనా పడింది.

జిల్లాలో ఉపాధి గ్యారెంటీ జాబ్ కార్డులు 3.84లక్షల వరకు ప్రభుత్వం జారీచేసింది. వీటి పరిధిలో 6.84లక్షల మంది కూలీలు పనులు చేస్తున్నారు. ఇందులో 5.94లక్షల మంది కూలీలు 3.53లక్షల జాబ్‌కార్డుల ద్వారా ఉపాధి పనుల ఆధారంగానే కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఇందులో సుమారు 54వేల వరకు దళిత, గిరిజన కుటుంబాలు కాగా, మిగిలిన వారంతా భూమి లేని ఇతర సామాజికవర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈనేపథ్యంలో జిల్లాలో అత్యధిక కుటుంబాల వారికి ఉపాధి పనులే జీవనాధారం. ఉపాధి పనులు ఎక్కువగా ఉపయోగించుకుంటున్న జిల్లాగా విజయనగరానికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక సార్లు లభిచింది. ఇటువంటి జిల్లాలో పని దినాల కల్పనలో అధికార యంత్రాంగం వెనుకబడిపోయింది. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 1.81కోట్ల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 1.70కోట్ల పనిదినాలు మాత్రమే కల్పించారు. 2023-24లో 2.10కోట్ల పని దినాలు లక్ష్యం పెట్టుకోగా 2.18 కోట్ల పనిదినాలు కల్పించగా, 2022-23లో 1.86 కోట్ల పనిదినాలకుగాను 1.95కోట్ల పనిదినాలు కల్పించారు. అంతకు ముందు ఉమ్మడి విజయనగరం జిల్లాలోనూ లక్ష్యానికి మించి పనులు కల్పించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఉపాధి పనులకు ఇంతటి అవసరం, ఆదరణ ఉన్న మన జిల్లాలో ఈ ఏడాది 11కోట్ల పనిదినాలు తగ్గిపోవడం గమనార్హమే. ఈ సంగతి కాస్త అటుంచితే, పనికి తగ్గవేతనం కూడా రాకపోవడం కొత్త సమస్యగా పరిణమించింది. మన జిల్లాలో మాత్రమే ఒకేసారి రూ.54తగ్గి రాష్ట్రంలోనే అతి తక్కువ వేతనం అందజేస్తున్న జిల్లాగా ఘనతకెక్కింది.

ఈ ఏడాది ప్రారంభంలోనే పని కల్పనతోపాటు వేతనాలు గిట్టుబాటు అయ్యేవిధంగా కూలీలను ప్రోత్సహించడంలోనూ అధికార యంత్రాంగం విఫలమైంది. సాధారణంగా ఈ జిల్లాలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు (మొదటి త్రైమాసికం) 40శాతం పనులు జరుగుతుంటాయి. ఈ లెక్కన ఏప్రిల్ నెలలో 53.85లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకు కేవలం 8.47లక్షల పనిదినాలు మాత్రమే కల్పించారు. ఇంకా 45.38లక్షల పనిదినాలు రానున్న పది రోజుల్లో పూర్తిచేయాల్సివుంది. దీన్నిబట్టి ఈ ఏడాది ఆరంభం నుంచే పని కల్పనలో వెనుకబాటు కనిపిస్తోంది. పని కల్పనలో 1 లేదా 2వ స్థానంలో ఉండే జిల్లా ప్రస్తుతం 7వ స్థానంలోకి వెళ్లింది. మరోవైపు ప్రభుత్వం లెక్కల ప్రకారం రోజువారీ వేతనం రూ.307 అందాల్సివుండగా, జిల్లా సరాసరి వేతనం రూ.172.2కు పడిపోయింది. 2024-25లో సరాసరి వేతనం రూ.226.15 చొప్పున అందాయి. తాజా లెక్కల ప్రకారం గతేడాదితో పోలిస్తే రూ.54 తగ్గినట్టు లెక్క. మూడేళ్ల క్రితం వరకు విజయనగరం జిల్లాలో అంతర్భాంగా వున్న పార్వతీపురం మన్యం జిల్లా వేతనం కూడా ప్రస్తుతం రూ.260గా ఉంది. ఇది కూడా కష్టానికి తగిన ఫలితం కాదంటూ ఉపాధి కూలీలు గగ్గోలు పెడుతున్న తరుణంలో విజయనగరం జిల్లాలో రూ.172కు పడిపోవడం ఇక్కడి కూలీలను కలవర పెడుతోంది. ఈ ఏడాది జనవరి 15వ తేదీ నుంచీ వేతనాలు బకాయి సుమారు రూ.70కోట్ల వరకు పెండింగ్‌లో ఉంది. దీంతో, వేతనదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేతన రేటు, పని కల్పన తగ్గినప్పటికీ కూలీలకు కష్టాలు మాత్రం పెరిగాయి. నిబంధనల ప్రకారం పని ప్రదేశంలో నీడ, నీరు వంటి సదుపాయాలు కల్పించాలి. ముఖ్యంగా వేసవిలో తప్పని సరిగా ఈ సదుపాయాలు అమలు చేయాలని నిబంధనలు చెబుతున్నాయి. ప్రభుత్వమే దీనికి సంబంధించిన అలవెన్సులు రద్దుచేయడం చూస్తుంటే కూలీలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో వేరేగా చెప్పనక్కర్లేదు. గతంలో పార, గునపాలు, తట్టలు ప్రభుత్వం ఇచ్చేది. లేదా వీటి కోసం అలవెన్సులైనా ఇచ్చేది. మూడేళ్లగా వాటి సరఫరా నిలిపివేసింది. అలవెన్సులు కూడా ఇవ్వడం లేదు. ఇలా అటు పనికోసమూ, ఇటు శ్రమకు తగ్గవేతనం రాక, వేతన బకాయి వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉద్యోగోన్నతి కోటా 50 శాతం కేటాయించాలి



ఇటీవల పంచాయత్ రాజ్ శాఖలో జరిన పాలనాసంస్కరణలో భాగంగా ఎంపిడిఒ పోస్టులను డైరెక్టర్ నియామకం ద్వారా ఉన్న 30శాతం కోటాను ఎత్తివేశారు. 100శాతం పోస్టులను ప్రమోషన్ ద్వారా నింపడానికి సంస్కరణలు తెచ్చారు. అయితే ఇప్పుడు ఎత్తేసిన డైరెక్ట్ నియామకం కోటా 30శాతం మొత్తాన్ని ఇఒపిఆర్‌డి, డిపిఒ వింగ్, సెక్రటేరియట్ వింగ్‌లకు మాత్రమే కేటాయిండం, జిల్లా పరిషత్, మండల పరిషత్ లో పనిచేస్తున్న పరిపాలన అధికారులకు డిరెక్ట్ నియామకం ఎత్తేవేసిన 30శాతం లో కనీస కోటా ఇవ్వకపోవడం వల్ల జిల్లా పరిషత్, మండల పరిషత్ లో పనిచేస్తున్న పరిపాలన అధికారులతో పాటు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్,రికార్డ్ అసిస్టెంట్‌లకు, ఆఫీసు సబార్డినేటర్ కేడర్‌కు తీరని అన్యాయం జరుగుతుంది. కావున వెంటనే దీనిని సవరించి తమకు సహజ న్యాయ సూత్రం ప్రకారం రావలసిన ఉద్యోగోన్నతి కోటాను (50శాతం) కేటాయించాలి.

సిహెచ్ మురళీ, ఎపి పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

ఎఐటియుసి విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్



కార్మికవర్గం పోరాడి పెట్టుబడిదారుల ఊచకోత వలన ప్రాణార్పణతో సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయి. రక్తం చిందించి సాధించిన కార్మికచట్టాలు కళ్లెదుటే ఆవిరవు తున్నాయి. కొత్తహక్కులు, నూతన సంక్షేమ పథకాలు సాధించడం మాటేమోకానీ ఉన్న హక్కులు, సౌకర్యాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యత ఉంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పిడికిలి బిగించి కార్మిక హక్కుల రక్షణ కోసం మేడే రోజున ప్రతినబూనుతూ శ్రామికవర్గ హక్కుల దినంగా యావత్తు ప్రపంచ కార్మికవర్గం మేడేను జరుపుకొంటోంది. కార్మికవర్గ హక్కుల పరిరక్షణ కోసం కర్తవ్య దినంగా నూతన హక్కుల సాధనవ్యవస్థలు, పాలకులు మారుతుంటే కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాలు మరిన్ని అమలు కావాల్సి ఉండగా దానికి విరుద్ధంగా నేడు పరిస్థితి మారుతోంది. ప్రస్తుత పాలకుల విధానాలు హక్కులను హరించేలా ఉండడంతో కార్మికులను కలవర పరుస్తోంది. 8గంటల పని విధానం స్థానంలో 12గంటల పని విధాన అమలుకు పారిశ్రామిక వేత్తలు పూనుకుంటున్నారు. సమానపనికి సమాన వేతనం చట్టాలు అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడం, లాభాల్లో నడుస్తున్న రైల్వేలు, బొగ్గు పరిశ్రమ, విశాఖ ఉక్కు లాంటి 37 ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రవేటీకరించడం లాంటి చర్యలు కార్మికవర్గాన్ని నాడు జరిగిన చికాగో పోరాట స్ఫూర్తితో పోరాట మార్గంలోకి నెడుతున్నాయి.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పేర్లతో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన



భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్నా 'సమాన పనికి - సమాన వేతనం' అమలు జరగకపోవడం వలన దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల పేర్లతో అనేక సౌకర్యాలు తగ్గించి, తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేయించుకొని శ్రమ దోపిడీ చేస్తున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడంతో పాటుగా ఆర్థిక, సామాజిక భద్రత లేకుండా చేస్తూ బహిరంగంగా శ్రమ దోపిడీకి పాల్పడు తున్నాయి. ఆర్టికల్ 14 ప్రతి ఒక్కరికీ చట్టాల నుంచి సమానమైన రక్షణ రాజ్యం కల్పించాలని చెబుతున్నా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు - రెగ్యులర్ ఉద్యోగుల మధ్య వేతన భేదాలు ఈ హక్కుకు విరుద్ధంగా ఉన్నాయి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన రక్షణ ప్రభుత్వాలు కల్పించటం లేదు. ఫలితంగా రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలే కాంట్రాక్టు, ఔట్ సోర్స్ ఉద్యోగుల శ్రమను భక్షిస్తూ వారి జీవితాలను పేదరికంలోకి, నిరంతర అభద్రతలోకి నెడుతున్నాయి.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలు భారతదేశ రాజ్యాంగ హక్కులకు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలభిస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలు సామాజిక అసమానతను పెంచి ఆర్థిక సంక్షోభాలకు దారితీస్తున్నాయి. ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోతున్నాయి. గౌరవప్రదమైన కుటుంబ జీవన నాశనం అవుతుంది. ఒకే రకమైన పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల్లాగే వేతనం ఇవ్వడం అనివార్యం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శ్రమ దోపిడీని తక్షణమే ఆపి, ఉద్యోగులకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన వేతనాలు, భద్రత కల్పించడానికి 75 ఏళ్ల రాజ్యాంగ అమలు కోసం చర్చ జరుగుతున్న ఈ సందర్భంలో సమగ్రమైన చట్టాలు, పాలసీలను అమలు చేయాలి.

- బి.కాంతారావు,
ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ , టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి రాష్ట్ర కో-చైర్మన్,

ఆదివాసీల్లో మానవ అభివృద్ధి సూచికల మెరుగుదల అత్యవసరం



భారత రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందించబడింది. అయినప్పటికీ, నేటికీ ఆదివాసీ తెగలు మౌలిక అవసరాలకు నోచుకోకుండా, అనేక ఆటుపోట్ల మధ్య జీవితం గడుపుతున్నారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మానవ అభివృద్ధి సూచికలు (ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణం, ఉపాధి అవకాశాలు) వంటి ప్రధానాంశాలలో గిరిజన తెగలు చాలా వెనుకబడ్డాయి. ఆరోగ్య సదుపాయాల లేమి వల్ల ఇప్పటికీ కొన్ని గిరిజన గ్రామాల్లో రోగులను డోలీలలో ఆసుపత్రులకు మోసుకెళ్లే దుస్థితి కొనసాగుతోంది. గిరిజన విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం రూపొందించిన జీవో 3ను రద్దు చేయడం వల్ల ఉపాధ్యాయ, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు తగ్గిపోయాయి. ఈ పరిస్థితి మార్చాలంటే జీవో 3ను పునరుద్దరించాలి. ప్రత్యేక డిఎస్సి నిర్వహించాలి. ఆరోగ్య కేంద్రాలు, రవాణా మార్గాలను అభివృద్ధి చేయాలి. మానవ అభివద్ధి సూచికలను మెరుగుపరచడం ద్వారా మాత్రమే వారిని సమాజ ప్రధాన జీవన స్రవంతి లోకి తీసుకురాగలం.

డాక్టర్ నిమ్మల సురేష్,
జిఎస్‌టిఒ, సామాజిక శాస్త్ర పరిశోధకులు
విజయనగరం

అధికారులకు, అనధికారులకు మేడే శుభాకాంక్షలు

డా॥ ఎన్.సురేష్,
GSTO, వాణిజ్య పన్నుల శాఖ
విజయనగరం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

MAY 1 INTERNATIONAL LABOUR DAY

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు

CH.V. స్వామి నాయుడు
పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్, కొత్తవలస

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

1st May LABOUR DAY

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
మేడే శుభాకాంక్షలు

తహశీల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది
కొత్తవలస మండలం

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

మేడే శుభాకాంక్షలు

శ్రీ కాళ్ల సన్యాసిరావు
యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు, మెంటాడ మండలం

శ్రీ కొండపల్లి సత్యనారాయణ
యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి, మెంటాడ మండలం

శ్రీ బాత్స పైడిరాజు — గౌరవ అధ్యక్షులు
శ్రీ చింత వెంకటరవికుమార్ — సహాధ్యక్షులు
కుసుమంచి నాగమణి — మహిళా అధ్యక్షురాలు

మరియు సభ్యులు, యుటిఎఫ్ - మెంటాడ మండలం

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
మేడే శుభాకాంక్షలు

ఎ.సత్య శ్రీనివాసు
MA., M.Ed.,
ప్రధానోపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
తాటిగూడ, గరివిడి మండలం,
విజయనగరం జిల్లా
యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు

1ST MAY LABOUR DAY

సమ సమాజ స్థాపన కోసం...నవ సమాజ నిర్మాణం కోసం...
సమకాలీన సమస్యల పరిష్కారం కోసం...మనమంతా
చేతులు కలుపుదాం..కార్మిక, కర్షక సోదరులకు
మేడే శుభాకాంక్షలు

రైస్‌మిల్లు కళాసీలు మరియు హమాలీస్ యూనియన్
(సిఐటియు అనుబంధం)
బలిజిపేట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

HAPPY LABOUR DAY 1ST MAY

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు

వి.గోపాల కృష్ణ, డిఎల్‌డిఒ,
పాలకొండ, పార్వతీపురం మన్యం జిల్లా

మరియు సిబ్బంది

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

ANDHRA PRADESH TREASURY SERVICE ASSOCIATION
Erst while Vizianagaram Branch

D. NAVEEN CHAND President	P.SURESH KUMAR Associate President	S.DIVYA BHARATHI Vice President (W)
P.SANTOSH KUMAR Vice President	Y.KAMINAIDU Vice President	B.V.S.M.NAIDU Vice President
K.V.S.S.SINDHURA Secretary	V.SARASWATHAMMA Joint Secretary	T. ANIL Joint Secretary
S.RANJITH KUMAR Joint Secretary	G.PRASANTH Treasurer	K.SANTOSH KUMAR Organising Secretary

APTSA STATE COUNCIL MEMBERS & EC MEMBERS

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

సమ సమాజ స్థాపన కోసం...
నవ సమాజ నిర్మాణం కోసం...
సమకాలీన సమస్యల
పరిష్కారం కోసం...
మనమంతా చేతులు
కలుపుదాం..
కార్మిక, కర్షక సోదరులకు
మేడే శుభాకాంక్షలు

బి.రమణ — అధ్యక్షులు
రెడ్డి శంకరరావు — కార్యదర్శి

విజయనగరం ముఠా కళాసి సంఘం
సిఐటియు అనుబంధం
విజయనగరం

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
మేడే శుభాకాంక్షలు

UTF

యుటిఎఫ్ మండల శాఖ
నెల్లిమర్ల మండలం

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు ఇవే మా మేడే శుభాకాంక్షలు

బి.సూరిబాబు — ప్రెసిడెంట్
వి.శ్రీనివాసరావు — కార్యదర్శి
బెనియా బలరాం — కోశాధికారి

మరియు సభ్యులు
తోపుడుబల్ల చిల్లర వర్తక కార్మిక సంక్షేమ సంఘం
పార్వతీపురం

మేడే శుభాకాంక్షలు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
జిల్లా ప్రజలకు ఇవే మా
మేడే శుభాకాంక్షలు



డా॥ పైల రమేష్‌రాజ్, అడ్వకేట్
జిల్లా కన్వీనర్, ఆమ్ ఆద్మీ పార్టీ, విజయనగరం జిల్లా

మేడే శుభాకాంక్షలు

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు

మీ
శ్రేయోభిలాషి
సంతకవిటి

మేడే శుభాకాంక్షలు

సమ సమాజ స్థాపన కోసం...నవ సమాజ నిర్మాణం కోసం...
సమకాలీన సమస్యల పరిష్కారం కోసం... మనమంతా
చేతులు కలుపుదాం.. కార్మిక, కర్షక సోదరులకు
మేడే శుభాకాంక్షలు

శ్రీ లక్ష్మీ ఏజెన్సీస్
బొబ్బిలి రోడ్, రాజాం

ప్రొ॥ కె.అనంతరావు

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు
మేడే శుభాకాంక్షలు

మైలాన్ స్టాఫ్ & వర్కర్స్ యూనియన్
రి.నెం.ఎ/1666/97(సిఐటియు అనుబంధం)
జి.చోడవరం గ్రామం, పూసపాటిరేగ మండలం, విజయనగరం జిల్లా

టి.వి.రమణ, గౌరవ అధ్యక్షులు	బి.సూర్యనారాయణ, అధ్యక్షులు	జి.పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి
జి.ఆదినారాయణ, ఉపాధ్యక్షులు	డి.వి.ఎల్.పి.ఎం.కిశోర్, జాయింట్ సెక్రటరీ	ఎ.గోపి, కోశాధికారి
ఎ.త్రినాధరావు, సహాయ కోశాధికారి	ఎం.రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ	పి.వెంకటరమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ
జి.కృష్ణంనాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్	ఎస్.సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్	ఎం.వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్

మేడే శుభాకాంక్షలు



గార్లి వెంకటరమణ (సన్యాసి)
సిఐటియు కోశాధికారి
పార్వతీపురం మన్యం జిల్లా

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు

పండ్ల వ్యాపారుల సంఘం
పార్వతీపురం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు
మేడే శుభాకాంక్షలు

రాజాం రైస్ మిల్లర్స్ యూనియన్

శ్రీనివాస మోడరన్ రైస్‌మిల్, పొనుగుటివలస	లక్ష్మీనారాయణ మోడరన్ రైస్‌మిల్, పొనుగుటివలస	
కె.ఎల్.ఆర్.రైస్‌మిల్, పొనుగుటివలస	సత్యనారాయణ మోడరన్ రైస్‌మిల్, రాజాం	మల్లిఖార్జున రైస్‌మిల్, రాజాం
కల్కి రైస్‌మిల్, రాజాం	వరలక్ష్మి రైస్‌మిల్, రాజాం	అన్నపూర్ణ మోడరన్ రైస్‌మిల్, మొగిలివలస
ఎం.జి.ఆర్. మోడరన్ రైస్‌మిల్, మొగిలివలస	ఐ.ఎస్.ఎన్. మోడరన్ రైస్‌మిల్, మొగిలివలస	రామస్వామి మోడరన్ రైస్‌మిల్, గడ్డిముడిదాం

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు

అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్
గంట్యాడ మండల కమిటీ

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక,
కర్షక, ఉద్యోగులకు, జిల్లా ప్రజలకు మేడే శుభాకాంక్షలు

జి. అప్పలసూరి, జిల్లా గౌరవ అధ్యక్షులు	బి.కాంతారావు(నాని), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి	కె.గురువులు, జిల్లా అధ్యక్షులు	బి.రవీంద్రబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ (PTI)

ఉపాధ్యక్షులు
పి.తేజేశ్వరి (PTI)
ఎన్.పద్మ, నాన్ టీచింగ్
రాంబాబు DEO-DPO Office
డి.జయగణేష్, మెసెంజర్

ప్రధాన కార్యదర్శి
కె.రమాదేవి CRT-KGBV
అడిషనల్ జనరల్ సెక్రటరీగా
ఆర్.శ్రీనివాసరావు డేటా ఆపరేటర్
కోశాధికారి (ట్రెజరర్)
బి.సింహాచలం MIS

జాయింట్ సెక్రటరీస్
డి.నరసింహం PTI
పి.నారాయణమూర్తి CRP
చిన్నమ్మలు KGBV నాన్ టీచింగ్
రామకృష్ణ మండల లెవెల్ అకౌంటెంట్
యం.రాజు సైట్ ఇంజనీర్

ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ & ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జె.ఎ.సి)
విజయనగరం జిల్లా కమిటీ

మేడే శుభాకాంక్షలు



గార్లి వెంకటరమణ (సన్యాసి)
సిఐటియు కోశాధికారి
పార్వతీపురం మన్యం జిల్లా

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే
ప్రపంచ కార్మిక దినోత్సవం
సందర్భంగా కార్మిక, కర్షక
సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు



బేతా వెంకటరమణ, అధ్యక్షులు
జి. పోలిరాజు, కార్యదర్శి

హెచ్‌పి గ్యాస్ వర్కర్స్ యూనియన్ -పార్వతీపురం

మేడే శుభాకాంక్షలు

జి.తులసి
అధ్యక్షులు

వై.శాంతికుమారి
కార్యదర్శి

ఎపి మధ్యాహ్న భోజన నిర్వాహకులు సంఘం
(సిఐటియు అనుబంధం)
పార్వతీపురం మన్యం జిల్లా

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల కష్టానికి గుర్తింపు...
చెమట చుక్క విలువకు చాటింపు..
కార్మిక పోరాటానికి మేలిమలుపు.. మేడే
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
కార్మిక, కర్షక
సోదరులందరికీ
మేడే శుభాకాంక్షలు



1st May
LABOUR DAY

ఎ.త్రినాధరావు
పరిపాలనాధికారి, జిల్లా పరిషత్,
విజయనగరం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజలకు
మేడే శుభాకాంక్షలు



గంట జ్యోతిలక్ష్మి
జిల్లా ప్రధాన కార్యదర్శి

ఐ.రమణమ్మ, నిడగల్లు, సెక్టారు లీడర్	ఎం.సత్యవతి, పెదంకలాం, సెక్టారు లీడర్	బి.లక్ష్మి, గుచ్చిమి, సెక్టారు లీడర్	ఎస్.శైలజ, సీతానగరం, సెక్టారు లీడర్

అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్
సీతానగరం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా (సిఐటియు అనుబంధం)

అమలుకు నోచుకోని హామీలు

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

అంగన్వాడీలు లేని ఊరు లేదు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలైన దాఖలాలు లేవు. పసిపిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం, పిల్లల ఆలనా పాలన చూపడంలో అంగన్వాడీ వర్కర్ల సేవలు కీలకం. కానీ వీరు నిత్యం సమస్యలతో సతమతమవడం షరామామూలే. కనీస వేతనాలు కూడా ఇవ్వని పరిస్తితి. ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా వీరి పరిస్థితులు మాత్రం మారలేదు. నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు, వంటావార్పులు చేసినా ఫలితం శూన్యం. గతిలేని పరిస్థితుల్లో పోరుబాటకు సన్నద్ధం అవుతున్నారు.



కలెక్టరేట్ వద్ద రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలు

మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, బాల సంజీవిని యాప్‌లో మార్పులు చేయాలని, వర్కర్లకు, హెల్పర్లకు, మినీ వర్కర్లకు మే నెలలో వేసవి సెలవులు అమలు కావడంలేదు. మినీ వర్కర్లకు ఖాళీ పోస్టుల్లో పదోన్నతలు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు అందించడం లేదు. గ్రేడ్ 2 సూపర్వైజర్ల పోస్టులకు మినీ వర్కర్లకీ అవకాశం కల్పించాలని వారు కోరుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. నిత్యావసర సరుకులు ధరలు పెరిగినా మెనూ ఛార్జీలు పెరగడం లేదు. అంగన్‌వాడీలకు పని భారం అధికంగా ఉంది. అదనపు హెల్పర్లను కేటాయించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి.

అమలకు నోచుకోని మంత్రి హామీ

మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తున్నామని మంత్రి సంధ్యారాణి చెప్పినప్పటికీ, అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇప్పటికీ జారీ చేయలేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందన లభించడం లేదు. గత ప్రభుత్వంలో 42 రోజుల సమ్మె సందర్భంగా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, ఇతర నాయకులు శిబిరాలకు వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టి 9 నెలలు దాటినా ఇంత వరకూ వేతనాలు పెంచకపోవడం, మినీలను మెయిన్లుగా మారుస్తూ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో అంగన్‌వాడీలు ఆందోళన చెందుతున్నారు. 42 రోజులు సమ్మె సందర్భంగా టిఎ, డిఎలు ఇస్తామని చెప్పి జీవో ఇచ్చారు. ఆ జీవోని ఇప్పటివరకు అమలు చేయలేదు. అంగన్వాడీ సెంటర్లకి గతంలో బియ్యం, పప్పు నేరుగా సెంటర్లకు వేసేవారు. కానీ ఇప్పుడు అంగన్వాడీ టీచర్లే వెళ్లి తెచ్చుకుంటున్నారు. 2022 నవంబర్ నెల మాత్రమే అంగన్వాడీ సెంట్రల్‌కి తీసుకొచ్చి వేశారు. తరువాత అటు అంగన్వాడి డిపార్ట్మెంటు, ఇటు రేషన్ డిపోలకు సంబంధించిన డిపార్ట్మెంట్ పట్టించుకోవడం లేదు. కలెక్టర్‌కి వినతిపత్రం ఇస్తే సరి చేస్తామని చెప్పారు. అయినా ఆ సమస్య పరిష్కారం కాలేదు. మారుమూల గ్రామాల్లోని పేద గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆహారాన్ని వండి పెడుతున్నారు. ప్రీ స్కూల్ నడపడం, రికార్డులు, ఆన్లైన్ వర్క్ వంటి అనేక పనులు వల్ల పని భారం పెరిగింది. వేతనం, వేసవి సెలవులు, పదోన్నతులు ఇవ్వడం లేదని అంగన్వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఐసిడిఎస్ పరిరక్షణ కోసం

అంగన్ వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, గ్రాట్యూటీ అనే నినాదంతో అంగన్వాడీలు సంవత్సరాల తరబడి పోరాడుతూనే ఉన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి మూడోసారి వచ్చింది. అంగన్వాడీ సమస్యలు పరిస్కారం చేయకపోగా ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా సెంటర్లు కుదించటానికి నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయి. కానీ ధరలకు అనుగుణంగా

పోరుబాటలో అంగన్వాడీలు!

వేతనాలు నయాపైసా కూడా పెంచలేదు. టిఎ ల్లులు ఇవ్వడం లేదు. 2022 ఏప్రిల్ 20 అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులకు 1972 చట్టల ప్రకారం గ్రాట్యూటికి అమలు చేయాలని తెలియజేసింది. కానీ అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయలేదు. లబ్ధిదారులను కుదిచించడానికి పోషణ ట్రాక్ యాప్‌ను తీసుకొచ్చింది. ప్రైవేటీకరణ విధానంలో భాగంగా రకరకాల యాప్ లు తెచ్చి వారిపై పనిభారం పెంచారు. పెరుగుతున్న ధరలతో మెనూ ఛార్జీలు ఏ మాత్రం సరిపోదు. గత 18 ఏళ్ల నుంచి బాలింతలకు, గర్భిణులకు చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగనవాడీలకు కనీసం ఉద్యోగ భద్రత కల్పించలేదు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం, కూటమి ప్రభుత్వంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. సెంటర్ల నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరస్థితికి అంగన్ వాడీలు నెట్టబడ్డారు. అంగనవాడీ కేంద్రాలను పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమీషనర్, ఎంఎస్, ఎంఆర్‌ఒ, ఎండిఒ, రాజకీయ నాయకులు అవమానిస్తూ వేధింపులకు గురి చేయడం నిత్యం ఎదో ఒక చోట జరుగుతూనే ఉంది. ఇలాంటి అనేక సమస్యల నడుమ అంగనవాడీ వర్కర్లు, హెల్పర్లు ఇబ్బందులు పడుతూనే, తమ సేవలను అందిస్తున్నారు. పాలకులు తీరులో మార్పు రావడం లేదు. వంటా వార్పులు, నిరసనలు, ధర్నాలు చేసిన ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో పోరుబాట పడుతున్నారు.

అప్పుల ఊబిలో వంటమ్మలు

- నాలుగు నెలలుగా అందని జీతాలు, బిల్లులు
- విద్యార్థులకు అన్నం పెట్టి పస్తులుంటున్న ఆయాలు
- పెంచిన మెనూ ఛార్జీల అమలు కరువు

జగన్నగోరు ముద్ద, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఇలా పాలకులు మారినప్పుడుల్లా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం పేర్లు మారుతున్నాయి. కానీ వంటమ్మల పరిస్థితి మాత్రం మారడం లేదు. నెలల తరబడీ జీతాలు అందక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమ కష్టానికి తగ్గ జీతం చెల్లించాలని పోరాడుతున్న వంటమ్మలను ప్రభుత్వాలు ఏమాత్రమూ పట్టించుకోవడం లేదనే చెప్పాలి. జిల్లాలోని 1799 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 5వేల మంది మహిళలు మధ్యాహ్న భోజనం ప్రభుత్వ మెనూ ప్రకారం వండి వడ్డిస్తున్నారు.

ప్రజాశక్తి - విజయనగరం టౌన్

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న వంటమ్మలకు నాలుగు నెలలుగా జీతాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం వంటమ్మల పెండింగ్ వేతనాలు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికల సంఘం నాయకులు, వంటమ్మలు కోరుతున్నారు. నెలంతా కష్టపడి పనిచేస్తున్న వంటమ్మలకు ప్రభుత్వం నెలకు గౌరవేతనం రూ.4500 ఇచ్చే ఈ తక్కువ జీతం కూడా చెల్లించకపోవడం దారుణం. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.5.95లు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.8.25లు మధ్యాహ్న భోజనం కోసం ఖర్చు చేస్తున్న వంటమ్మలకు బిల్లులు కూడా చెల్లించకపోవడంతో వంటమ్మల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తామని చెబుతున్న కూటమి ప్రభుత్వం పెండింగ్ జీతాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

వంటమ్మలు కోరుతున్నారు.

తప్పని రాజకీయ వేధింపులు

వంటమ్మలకు కూడా రాజకీయ వేధింపులు తప్పడం లేదు. రాజకీయ కక్షలతో జిల్లాలో వంటమ్మలను తొలగిస్తున్నారు. తాము చెప్పిన వారినే అంగన్వాడీ, సంఘ మిత్రలు, ప్రభుత్వ పాఠశాలల్లో వంటమ్మలుగా పెట్టుకోవాలంటూ స్థానిక నేతలు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. గజపతినగరం, వేపాడ, డెంకాడ, విజయనగరం మండలంలో జొన్నవలస ఇలా జిల్లా వ్యాప్తంగా వంటమ్మలను రాజకీయ ఒత్తిళ్ళలో తొలగించారు. ప్రభుత్వ జీవో 108 ప్రకారం వంటమ్మలకు నెలకురూ.11,500లు చెల్లించాలి. అయితే నెలకు రూ.4,500లు మాత్రమే ఇస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయమ్మల పరిస్థితి జీతాలు అందక మరింత దారుణంగా ఉంది. వీరికి గుర్తింపు కార్డు మంజూరు చేయలేదు. యూనిఫారం, సోపులు, ఫినాయిల్, గౌజు, పిఎఫ్, ఈఎస్‌ఐ అమలు కావడం లేదు. ఇకనైనా ప్రభుత్వం పెండింగ్ జీతాలు చెల్లించాలని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వంటమ్మలు, ఆయమ్మలు కోరుతున్నారు.

మెనూ ఛార్జీలు పెంచినా..

మరో వైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నవంబర్ నెలలో ప్రస్తుతం రేటు కంటే రూపాయి పెంచుతున్నట్లు ప్రకటించారు. పెంచిన రేటు ప్రకటించారు తప్ప నేటికి అమలు కాలేదు. దీంతో పెరిగిన రేట్ల భారాలను మోస్తూ విద్యార్థులకు అప్పులు చేసి వంటమ్మలు బోజనాలు పెడుతున్నారు.

బకాయి వేతనాలు, బిల్లులు కోసం ఉద్యమిస్తాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెనూ ఛార్జీలు రూపాయి పెంచుతున్నామని నవంబర్‌లో ప్రకటించినా నేటికీ అమలు చేయలేదు. నాలుగు నెలల వేతనాలతో పాటు, బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇలా అయితే పిల్లలకు ఎలా వండి పెట్టగలరు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఉద్యోగ భద్రత లేదు. ఉద్యోగ భద్రత,పెండింగ్ బకాయిలు, వేతనాలు పెంపు కోసం మేడే స్పూర్తితో ఉద్యమిస్తాం.

- బి.సుధారాణి, జిల్లా కార్యదర్శి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు యూనియన్

కార్మికులకు భద్రత కరువు?

- పరిశ్రమల్లో మగ్గుతున్న శ్రామికులు
- కానరాని కనీస సదుపాయాలు

ప్రజాశక్తి - పూసపాటి రేగ

భద్రత లేని బతుకులు.. కనీస సదుపాయాలకు నోచుకోని కష్టజీవులు.. అరకొర జీతాలతో కాలం వెలదీస్తున్న కార్మికులు.. పట్టించుకోని అధికారులు.. మినీ పారిశ్రామిక వాడగా వెలుగుతున్న పూసపాటిరేగ మండలంలోని పరిశ్రమాల్లో పనిచేస్తున్న కార్మికుల ధైన్యస్థితి.. వారి అవస్థలపై మేడే ప్రత్యేక కథనం.

పూసపాటిరేగ మండలాన్ని ఒక మినీ పారిశ్రామిక వాడగా చెప్పుకుంటారు. ఈ ప్రాంతంలో మైలాన్, ఎస్‌ఎంఎస్, హెచ్‌బిఎల్, సిపి ఆక్వా, విజయనగర్ బయోటెక్, డానిక, రెడ్డీస్, అరబిందో లాంటి పరిశ్రమలు సుమారుగా 15 వరకూ ఉన్నాయి. సుమారుగా 10 వేల మంది కార్మికులు ఈ పరిశ్రమల్లో పనిచేస్తున్నారని అంచనా. వీరిపై వీరి కుటుంబీకులు సుమారుగా 50వేల మంది ఆధారపడి ఉన్నారు. కార్మికులకు పనికి తగ్గా వేతనం లేకపోయినప్పటికీ కనీస సదుపాయాలకు నోచుకోవడం లేదంటే నమ్మలేని నిజం. పనికి తగ్గ వేతనం లభించడం లేదని సిఐటియు ఎప్పటినుంచో గగ్గోలు పెట్టినా యాజమాన్యాలు పెడచెవిని పెడుతున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికుడు గుంతెత్తి తన సమస్యను చెప్పుకునే స్వాతంత్రం లేకుండా చేసింది. వారి పక్షాన పోరాడుతున్న సిఐటియు లాంటి సంస్థలకు కఠినమైన ఆజ్ఞలు జారీ చేసి నొరునొక్కే ప్రయత్నం చేస్తుంది. ఈ ప్రభుత్వం వచ్చాక కార్మికుడు యాజమాన్యాల కింద బానిసల మారిపోవలసిన పరిస్థితులు నెలకొన్నాయి.

పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు లేక కనీస సదుపాయాలు లేక అరకొర జీతాలతో కాలం వెలదీస్తున్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ లాంటి కార్మికులకు ప్రయోజనం కల్పించే వాటిని కట్టకపోయినా కాంట్రాక్టర్లను పరిశ్రమలు కనీసం ప్రశ్నించకపోవడం ఆశ్చర్యకరం. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఎటువంటి భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం దారుణం. ఎంతోమంది కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈ ప్రాంతంలో ఇఎస్ఐ హాస్పిటల్ కోసం ఎన్నో ఏళ్లుగా సిఐటియు పోరాటం చేస్తుంది. అయినా ఫలితం దక్కడం లేదు. కార్మికుల పక్షాన మాట్లాడే పాలకులు కరువయ్యారు.

పరిశ్రమల నుంచి వస్తున్న కాలుష్యానికి కార్మికులతో పాటు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వెంటనే ప్రభుత్వాలు చొరవ తీసుకొని కాలుష్యాన్ని



నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పూసపాటిరేగ సిఐటియు మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇక్కడ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కూడా ఏ రకమైన భద్రత లేదు. సరియైన భద్రత ప్రమాణాలు లేకపోవడం వల్ల పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలో అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. యాజమాన్యాలు భద్రత ప్రమాణాలు పాటించాలని చెప్పి డిమాండ్ చేస్తున్నారు. ఇంకొక పక్క కొన్ని రసాయనిక పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులకు గురై తమ ఆరోగ్యాలను పాడు చేసుకుని జీవితాంతం బాధపడుతున్నారు. వీటి పైన కూడా ప్రభుత్వాలు ఏ రకమైన చర్యలూ తీసుకోవడం లేదు. ఈ ప్రాంతంలో సుమారు 10 వేల మంది కార్మికులు పనిచేస్తునందున ఇక్కడ ఒక ఇఎస్ఐ డిస్పెన్సరీ అవసరం ఉందని అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఇక్కడ ఇఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు విశాఖపట్నం మల్కాపురంలో ఉన్న ఇఎస్ఐ హాస్పిటల్‌కి తీసుకెళ్లడం తప్ప వేరే మార్గం లేదు. వెంటనే పూసపాటిరేగ పారిశ్రామిక ప్రాంతంలో ఒక ఇఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ పరిశ్రమల ద్వారా వెదజల్లుతున్న జల, వాయు, శబ్ద కాలుష్యం వల్ల ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యానికి తీవ్ర హాని కలుగుతుంది. ఈ కాలుష్యాలను నియంత్రించడానికి అటు పరిశ్రమల యాజమాన్యాలు కానీ, ఇటు ప్రభుత్వాలు గానీ పట్టించుకున్న పరిస్థితులు లేవు. పరిశ్రమలు విడుదల చేస్తున్న వ్యర్థ జలాలు భూగర్భంలో కలిసిపోయి ఈ ప్రాంతంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు గ్రామాలే తాగునీటి లేక విలువలాడుతున్న పరిస్థితి నెలకొంది. వాయు కాలుష్యంతో పిల్లలు, వృద్దులు, మహిళలు, గర్భిణుల్లో శ్వాసకోశ వ్యాధులు ప్రబలి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్షవాతం, కీళ్ల నొప్పులు క్యాన్సర్ లాంటి వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఇదంతా యాజమాన్యాలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిసినా బహిరంగ సత్యమే. ఈ సమస్యలపై యూనియన్లు తదితర సంస్థలు పోరాటం చేస్తే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వాలు పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తుంటే సమస్యలున్నాయని ఆపేయడం ఎలా అంటూ ప్రజాప్రతినిధులే తిరిగి గొంతు ఎత్తడం ఈ ప్రాంతంలో విడ్డూరం. ప్రజలు ప్రాణాలు కాపాడవలసిన పాలకులే యాజమాన్యాలు తొత్తులుగా మారి పోతుండటంతో ఇలాంటి దుస్థితి నెలకొంటు ందని ప్రజలు వాపోతున్నారు. పరిశ్రమల కాలుష్యం వల్ల పచ్చని పంట పొలాలు బీడు భూములుగా దర్శనమిస్తున్నాయి. పంట దిగుబడి తగ్గిపోయి రైతులు ఆర్థిక స్థితి దిగజారిపోయి అప్పుల పాలవుతున్నారు. ఈ కాలుష్యం మత్స్యకారులను మరింత వెంటాడుతుంది. పరిశ్రమలు విడుదల చేస్తున్న వ్యర్థ జలాలను సముద్రంలోకి వదిలేయడంతో చేపలు చనిపోతున్నాయి. మత్స్యకారుల పక్షాన పోరాడే నాయకుడే కరువయ్యాడు.

కార్మికోద్యమం ఒక శక్తిగా ఎదిగింది



దేశంలో కార్మికోద్యమం ఒక సామాజిక, ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదిగింది. ఇది కార్మికుల హక్కులను కాపాడడం, వారి జీవన పరిస్థితులను మెరుగుపరచడం కోసం నిరంతరం పోరాడుతోంది. ఈ ఉద్యమం ఔపనివేశిక కాలం నుండి స్వాతంత్ర్యానంతర భారతదేశం వరకు వివిధ దశలలో ఎదిగింది. మే డే, అంటే మే 1, కార్మికుల సంఘీభావం, వారి పోరాట స్ఫూర్తిని సూచించే అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా భారతదేశంలో కూడా ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉంది.

ఔపనివేశిక యుగంలో, బ్రిటిష్ ఆధిపత్యం వల్ల కార్మికులు తీవ్రమైన దోపిడీకి గురయ్యారు. 19వ శతాబ్దం చివరలో, బొంబాయి, కలకత్తా వంటి నగరాలలోని జౌళి, రైల్వే కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితమైన సమ్మెలు చేపట్టారు. 1920లో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) స్థాపనతో కార్మికోద్యమం మరింత బలపడింది. స్వాతంత్ర్య ఉద్యమంతో కార్మికోద్యమం సమాంతరంగా నడిచింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకులు కార్మిక సంఘాలతో సన్నిహితంగా పనిచేశారు. స్వాతంత్ర్యానంతరం, కార్మికోద్యమం కొత్త దిశలో పయనించింది. పారిశ్రామికీకరణ, ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన, కార్మిక చట్టాల అమలు వంటివి కార్మికులకు కొంత రక్షణ కల్పించాయి. కానీ, ఈ ఉద్యమం రాజకీయ పార్టీల ప్రభావంతో విభజనకు గురైంది. ఐఎన్‌టియుసి, సిఐటియు, బిఎంఎస్ వంటి ట్రేడ్ యూనియన్లు వివిధ రాజకీయ సిద్ధాంతాలతో ఏర్పడ్డాయి. అయినప్పటికీ, కార్మికుల హక్కుల కోసం పోరాటం, కనీస వేతనం, ఎనిమిది గంటల పని దినం, సామాజిక భద్రత వంటి డిమాండ్లు ఈ ఉద్యమానికి కేంద్ర బిందువులుగా ఉన్నాయి. ప్రస్తుతం భారత కార్మికోద్యమం సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ, సాంకేతిక పురోగతి కార్మిక రంగంలో పెను మార్పులను తెచ్చాయి. అసంఘటిత రంగం, ఇది భారత కార్మిక శక్తిలో సుమారు 90శాతం ఉంది, ఇప్పటికీ తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటోంది. అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ, కనీస వేతనం వంటి ప్రాథమిక హక్కులు అందుబాటులో లేవు. గిగ్ ఎకానమీ, ఒప్పంద పని ఆటోమేషన్ వంటివి కార్మికుల ఉపాధి భద్రతను సవాలు చేస్తున్నాయి. కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త కార్మిక చట్టాలు కార్మికుల ముందు కొత్త సవాళ్ళను ఉంచుతున్నాయి. కొత్త లేబర్ కోడ్ ప్రభుత్వం, యజమానుల నుండి తగిన రక్షణ లేకపోవడంతో కార్మికోద్యమం కొత్త వ్యూహాలను అన్వేశించే పరిస్థితి కల్పించింది. ప్రస్తుత సవాళ్లు ఉన్నప్పటికీ, కార్మికుల ఐక్యత సంఘటన సామర్థ్యం ఈ ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నాయి. మే డే కార్మికుల గౌరవం, హక్కులు సంఘీభావానికి చిహ్నంగా నిలుస్తూ, సమానమైన, న్యాయమైన సమాజం కోసం పోరాటాన్ని ప్రేరేపిస్తుంది. ఈ సందర్భంగా, కార్మికుల సహకారాన్ని గుర్తించడం, వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.

- పి.రమణ ప్రభాత్, జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి, విజయనగరం.

ఐక్యత అవసరం



నేడున్న పరిస్థితులు బట్టి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులంతా ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టగలం. నయా ఉదారవాద విధానాలు తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో మనమధ్య ఐక్యతకు కూడా ఇబ్బందులు వస్తున్నాయి. అందువల్ల నేటి రోజుల్లో ఐక్యంగా ఉండటం కూడా ఒక విజయం లాంటిది. అన్ని వర్గాల ప్రజలపైనా దాడులు పెరుగుతున్నాయి. ఉద్యోగ ఉపాధ్యాయలపై కూడా తీవ్రమైన దాడిజరుగుతోంది. కావున అందరూ కలిసి ముందుకు సాగితేనే మనుగడ సాగించగలం. అందువల్ల అందరు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

కెవి శివానంద్ కుమార్
రిటైర్డ్ పర్యవేక్షక ఇంజనీర్

సరైన వేతనాలు లేవు..



పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు లేవు. కనీస సదుపాయాలు లేక అరకొర జీతాలతో కాలం వెల్లదీస్తున్నారు. కాంట్రాక్టర్లు ఇఎస్ఐ, పిఎఫ్ లాంటివి కట్టకపోయినా పరిశ్రమలు కనీసం పట్టించుకోవడం లేదు. కార్మికులకు ఎటువంటి భద్రత ప్రమాణాలు పాటించడం లేదు. దీంతో చాలా మంది కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఎక్కువ పరిశ్రమలున్న పూసపాటిరేగ ప్రాంతంలో ఇఎస్ఐ ఆస్పత్రి పెట్టాలని ఎన్నో ఏళ్లుగా సిఐటియు పోరాటం చేస్తుంది. అయినా ఫలితం దక్కడం లేదు. కార్మికుల పక్షాన మాట్లాడే పాలకులు కరువయ్యారు. వెంటనే ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఇఎస్ఐ ఆస్పత్రిని నిర్మించాలి. ఇంకొక పక్క కొన్ని రసాయనిక పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులకుగురై తమ ఆరోగ్యాలను పాడు చేసుకుని జీవితాంతం బాధపడుతున్నారు. వీటి పైన కూడా ప్రభుత్వాలు ఏ రకమైన చర్యలూ తీసుకోవడం లేదు.

- బచ్చల సూర్యనారాయణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

ఉద్యోగుల సమస్యలు అలాగే ఉన్నాయి..



ప్రభుత్వం ఏర్పడి సుమారు సంవత్సరమైనా ఉద్యోగుల సమస్యలు అలానే ఉన్నాయి. కనీసం పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్ ఎపిజిఎల్ఐ జిపిఎఫ్ జడ్‌పిపిఎఫ్ బకాయిలు సుమారు రూ.25వేల కోట్లు విడుదల చేయలేదు. పిఆర్‌సి కమిషన్ వేస్తామని కాలయాపన చేస్తున్నారు. ఐఆర్‌ను కూడా ప్రకటించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులు సమస్యలపై తక్షణమే స్పందించి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండు చేస్తున్నాయి. ఎన్నికలు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు కనీసం ఒక్కటి కూడా అమలు చేయడం లేదు. డిఎలు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటించినా రాష్ట్ర ప్రభుత్వం డిఎ బకాయిలను ప్రకటించలేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగులను భర్తీ చేయడం లేదు. సిపిఎస్ ఉద్యోగుల సమస్యలపై తక్షణమే న్యాయం చేయాలి. ఇంకా కాలయాపన చేయకుండా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి.

- ఎ.సురేష్, ఎన్‌జిఒ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి, విజయనగరం

దేశాభివృద్ధిలో నిర్మాణ కార్మికుల పాత్ర కీలకం



దేశంలో అభివృద్ధి నిర్మాణ రంగంలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, గృహ నిర్మాణాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇతర పారిశ్రామిక సౌకర్యాల నిర్మాణం దేశ ఆర్థికవృద్ధికి ఊతమిస్తున్నాయి. ఈ నిర్మాణ ప్రక్రియలో కార్మికులు వెన్నెముకగా వ్యవహరిస్తారు. అయితే, ఈ కార్మికుల నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా దేశ అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చు. దేశంలో నిర్మాణ రంగం దాదాపు 60 మిలియన్ల మంది కార్మికులను ఉపాధితో కల్పిస్తుంది, వారి శ్రమ లేకుండా దేశంలోని పట్టణీకరణ, రవాణా సౌకర్యాలు, గృహ నిర్మాణ ప్రాజెక్టులు సాధ్యం కాదు. నిర్మాణ రంగం గ్రామీణ ప్రాంతాల నుండి వలస వచ్చే కార్మికులకు ఉపాధి అవకాశాలను అందిస్తూ, గ్రామీణ-పట్టణ ఆర్థిక అనుసంధానానికి దోహదపడుతుంది. నిర్మాణ కార్మికులు ఎదుర్కొనే సవాళ్లు, నిర్మాణ కార్మికులు తమ కషి ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నప్పటికీ, వారు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. నిర్మాణ కార్మికుల సామర్థ్యాన్ని పెంచడం అనేది కేవలం వారి జీవనోపాధి కోసం మాత్రమే కాక, దేశ సమగ్ర అభివృద్ధి కోసం కూడా అత్యవసరం.

- యడ్ల గోవిందరావు
గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు విజయనగరం జిల్లా

శ్రమ దోపిడీకి గురవుతున్న మున్సిపల్ కార్మికులు

కూటమి ప్రభుత్వం మాట నిలుపుకోకపోతే పోరాటాలకు సిద్ధమవుతాం

ప్రజాశక్తి - సాలూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పురపాలక సంఘాలు, కార్పొరేషన్లలో కార్మిక వర్గం పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్యాన్ని విడనాడాలి. లేకుంటే కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ వెల్లడించింది. మేడేను పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి అనుకూలంగా నిర్ణయాలు చేయాలి. లేకుంటే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుంది.

స్థానిక సమస్యలను పరిష్కరించని పాలకవర్గాలు, అధికారులు

ఉమ్మడి విజయనగరం జిల్లాలో విజయనగరం కార్పొరేషన్, బొబ్బిలి, రాజాం, నెల్లిమర్ల మున్సిపాలిటీల్లో సుమారు 1100 మంది, పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో పార్వతీపురం, పాలకొండ, సాలూరు మున్సిపాలిటీలలో సుమారు 400 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. అన్ని పట్టణాల్లో కార్మికులకు ప్రతి ఏటా ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు పూర్తిస్థాయిలో కార్మికులందరికీ నిధులు లేవనే కారణంతో అందించడం లేదు. ఏళ్ల తరబడి నేటికీ యూనిఫారం కుట్టు ఛార్జీలు కూడా చెల్లించడం లేదు. ఇక కార్మికులకు రెగ్యులర్ పనిలో ఉపయోగపడే చీపుర్లు, బుట్టలు, తోపుడు బండ్లు సరిపడేలా ఇవ్వడం లేదు. అన్ని పట్టణాల్లో దాదాపు డస్ట్ బిన్నులకు కన్నాలు పడి ప్రజలు వేసే చెత్త సగం కింద పడిపోయే పరిస్థితులు నేడు మున్సిపాలిటీల్లో ఉన్నాయి. నిధుల్లేవనే కారణంతో కార్మికులు అనేకచోట్ల వారి పనుల్లో అవసరాల కోసం సొంత డబ్బులు పెట్టి మెటీరియల్ కొనుక్కుంటున్న పరిస్థితులు ఉన్నాయి.

పెరుగుతున్న పనిభారం

దాదాపు ఉమ్మడి జిల్లాలో ఎక్కువ పట్టణాల్లో గల కార్మికులపై పనిభారం పెరుగుతుంది. ప్రధానంగా చనిపోయిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వకపోవడం, రిటైర్ అవుతున్న స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు నియమించుకోవడంతో పనిచేస్తున్న కార్మికులతోనే పని సర్దుబాటు చేసి పని ఒత్తిడి పెంచేస్తున్నారు. దీంతో అనేకమంది కార్మికులు అనారోగ్యాలుకు గురవుతున్నారు.

పేపర్లకే పరిమితం అవుతున్న జీవోలు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చేసిన అనేక నిర్ణయాలు పేపర్లకే పరిమితమవుతున్నాయి. విధులు నిర్వహిస్తూ ఆరోగ్యంతో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించింది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో పాలకవర్గాల నిర్లక్ష్యం వల్ల పట్టణాల్లో చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందడం లేదు. పాలకవర్గాలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారమే కాకుండా ఉద్యోగాల నియామకాలు, ఇతర బెనిఫిట్స్ అందని పరిస్థితి ఉంది.

కార్మిక నివాసాలపై దృష్టి పెట్టని పాలకవర్గాలు

పట్టణాలను మురికి నుంచి శుభ్రం చేస్తున్న కార్మికుల నివాసాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి దృష్టి పెట్టడం లేదు. దీనివల్ల ఇరుకైన గదుల్లో రెండు, మూడు కుటుంబాలు నివాసం ఉంటున్న పరిస్థితులు మున్సిపాలిటీల్లో ఉన్నాయి. ఇళ్ల స్థలాల కోసం చివరకు మున్సిపల్ కార్మికులు బొబ్బిలి, సాలూరులో పోరాటాలు చేసినా స్పందించని పరిస్థితి ఉంది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేసి మున్సిపాలిటీ కార్మికుల వీధుల్లో కాలువలు, రోడ్లు మంచినీటి సదుపాయం కల్పించాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపించడం లేదు. చివరకు స్మశాన వాటికలకు రోడ్లు కూడా సరిగ్గా లేని పరిస్థితి. కార్మిక కుటుంబాలు చనిపోతే దహన సంస్కారాలు ఎండ, వానలోనే నిర్వహించాల్సిన పరిస్థితి సాలూరులో ఉంది. దాదాపు ఎక్కువ పట్టణాల్లో ఈ పరిస్థితులు కార్మికుల ఎదుర్కొంటున్నారు.



అలాగే పెరగని ఇంజనీరింగ్ కార్మికుల జీతాలతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. రాష్ట్రంలో పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులకు గత వైసిపి ప్రభుత్వం రూ.21వేలు వేతనం చేసినప్పుడు అదే కాంట్రాక్ట్ కార్మికులు ఇంజినీరింగ్ సెక్షన్‌లో ఉన్న వారికి పెంచలేదు. జీవో 36 అమలు చేయాలి. యూనియన్ నేటికీ పోరాడుతున్నా గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో చలనం లేదు. దీనివల్ల పెరిగిన ధరలు ఆర్థిక ఇబ్బందులతో ఇంజినీరింగ్ సెక్షన్‌లో ఉన్న కార్మికులు తీవ్ర నష్టాన్ని గురవుతున్నారు. పాలక వర్గాలు అధికారులు వెంటనే జీవో అమలు చేసి కార్మికులందరికీ జీతాలు పెంచేలా నిర్ణయం చేయాలి. 12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఉద్యోగులు, కార్మికులకు మేలు చేసే నిర్ణయాలు చేయడం లేదు. దీంతో కార్మిక వర్గం 12వ పిఆర్‌సి ప్రకటించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ వేతనాలు పెంచుకుంటే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం

కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేస్తే రాష్ట్రంలో గల కాంట్రాక్ట్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి. ఆ విధంగా ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలి. లేకుంటే గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 279 జీవో తెచ్చి కార్మికుల నష్టం చేయాలని చూస్తే సమ్మె చేసి ప్రభుత్వాన్ని ఓడించాం. ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోకూడదు. మేడే సాక్షిగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చేపడుతున్న నిర్ణయాలను ఐక్య పోరాటాలకు వెళ్లి దానికి కార్మిక వర్గం సిద్ధపడాలని కోరుతున్నాం.



- ఎన్‌వై నాయుడు,
రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

లైంగిక వేధింపుల నిరోధక చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి - పార్వతీపురం



పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధించే చట్టం ప్రభుత్వాలు అమలు చేయాలి. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన స్థానం కల్పించాలి. చట్టం ముందు అందరూ సమానులే. పని ప్రదేశాల్లో మహిళా కార్మికులకు అన్ని విధాలా రక్షణ కల్పించే బాధ్యత ఆయా సంస్థలదే. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, తదితరాల్లో పురుషులతో పాటు పనిచేస్తున్న శ్రామిక మహిళలకు రక్షణ కల్పించబడుతుందా లేదా అనేది పర్యవేక్షించాల్సిన ప్రభుత్వాలు ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవటం లేదు. ఫలితంగానే శ్రామిక మహిళలు, విద్యార్థినిలపై వేధింపులు, దాడులు, దౌర్జన్యాలు నానాటికీ పెరుగుతున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో శ్రామిక మహిళలకు ఉపాధి కల్పించాల్సింది పోయి రాజకీయ వేధింపులతో విఒఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కెజిబివి, మధ్యాహ్న భోజనం, స్కూల్ స్వీపర్లు తదితర రంగాల్లో ఎక్కువమందిపై రాజకీయ కక్ష సాధింపుల్లో తొలగించడం దుర్మార్గమన్నారు. దీనిపై జిల్లాలో ఆందోళన పోరాటాలతో కక్ష సాధింపు చర్యలను కొంతమేర అడ్డుకోగలిగామ న్నారు. ఇటీవల కాలంలో కోల్‌కత్తా ఆర్జి మెడికల్ కాలేజీలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం దేశమంతా ఉలిక్కిపడేలా చేసింది. ప్రతి ఒక్కరూ ఈ ఘటన పట్ల తమ నిరసన తెలపాలి. ఘటనతో మహిళలకు రోడ్లమీద రక్షణ లేదు.

స్కీమ్ వర్కర్లగా ఆశాలు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆర్పీలు తదితర శ్రామిక మహిళలకు కనీస వేతనాలు లేవు. అలాగే అసంఘటిత రంగంలో 1.43 కోట్లు మంది పనిచేస్తున్న శ్రామిక మహిళలు (బిల్డింగ్ రంగం, షాపులు, వ్యవసాయం, విగ్గులు, చింత పిక్కలు, పూలదండలు, కోళ్ల పరిశ్రమల్లో పనిచేసిన) కనీస సౌకర్యాలు, వేతనాలు లేవు శ్రమ దోపిడీకి గురౌతున్నారు. వీటితో పాటు శ్రామిక మహిళలపై పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు దాడులు అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. మహిళలు, పసి పిల్లలపై జరుగుతున్న హింసను అరికట్టాలి. అందరికీ ఉపాధి కల్పించాలి. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు అన్ని స్థాయిల్లోనూ ఏర్పాటు చేయాలి. లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేవు వాష్ రూమ్‌ల్లోనూ, టాయిలెట్లు కూర్చోవడానికి అవకాశాలు లేవు ఈ సౌకర్యాలు కేరళలో కల్పిస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలి. స్కీం వర్కర్లందర్నీ రెగ్యులరైజ్ చేయాలి. ఉపాధి భద్రత కల్పించాలి రాజకీయ వేదింపుల ఆపాలి. పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి, లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.ధరలను అదుపు చేయాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని శ్రామిక మహిళా సంఘం కోరుతుంది.

వి.ఇందిర, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్,
పార్వతీపురం మన్యం జిల్లా.

మేడే స్ఫూర్తితో

ఆశా వర్కర్ల సమస్యలపై ఉద్యమం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

మేడే స్ఫూర్తితో ఆశా వర్కర్ల హక్కులు, సమస్యల పరిష్కారానికి ఉద్యమం ఉధృతం చేస్తాం. గత 20 ఏళ్ల నుంచి ఆశా కార్యకర్తలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఆరోగ్య సేవలందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కరోనా సమయంలోనూ ప్రాణాలు లెక్కచేయకుండా సేవలందించారు. కరోనా వారియర్స్‌గా కూడా ఆశాలను పిలిచారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశా వర్కర్లు పనిని గుర్తించి ప్రశంసలు కూడా చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆశా వర్కర్లు చేసిన పనిని ప్రశంసించారు. కానీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదు. కనీస వేతనాలు లేవు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవు. ప్రభుత్వ సెలవులు లేవు. పని భారం పెరిగింది. దీంతో అనేకమంది హార్ట్ ఎటాక్‌తో చనిపోతున్నారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు 2023లో డిసెంబర్ 12, 13 తేదీల్లో కలెక్టర్ ఆఫీస్ దగ్గర రెండు రోజులు రాత్రీ పగలు ఉండి నిరసన తెలిపాం. 2024 ఫిబ్రవరి 8న విజయవాడలో ధర్నా చేశాం. 9న గత ప్రభుత్వం అధికారులతో చర్చలు ఏర్పాటు చేసి మినిట్స్ కాపీ కూడా ఇచ్చారు. ఇప్పటివరకు ఏమీ అమలు కాలేదు. దీంతో 2025 మార్చి 6న మళ్లీ విజయవాడలో ధర్నా చేశాం. 5న కమిషనర్ చర్చలు జరిపారు. వేతనాలు పెంచమని. ప్రభుత్వ సెలవులు ఇమ్మని పని భారం తగ్గించమని, సంక్షేమ పథకాలు అమలు చేయమని, రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 ఏళ్లకు పెంచమని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించమని అర్హత ఉన్నచోట ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇమ్మని, రికార్డులు ప్రభుత్వ ఇవ్వాలని కమిషనర్‌కు చెప్పడం జరిగింది. అయినా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. మే డే స్ఫూర్తితో భవిష్యత్తులో హక్కుల సాధనకు మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు, కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా తీసుకొచ్చి కార్మిక వ్యతిరేకంగా ఉన్న విధానాలకు, అలాగే ధరలు పెరుగుదలకు వ్యతిరేకంగా మే 20న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలి

- ఎం.శివాని, కార్యదర్శి,
ఎపి ఆశా వర్కర్స్ యూనియన్, పార్వతీపురం మన్యం జిల్లా

కార్మికులపై గుదిబండగా లేబర్‌కోడ్లు

మోడీ జోడిలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం అసంఘటిత కార్మిక గుండెల్లో లేబర్ కోడ్ చట్టాలను తీసుకొచ్చి వారి బతుకులు దుర్భరం చేస్తుంది. ముఠా, భవన నిర్మాణ, ఆటో కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు, ఆశా, మధ్యాహ్నం భోజనం, స్కీం వర్కర్లు ఇలా ప్రతి కార్మికుడ్ని రోడ్డున పడేసే మోడీ, కూటమి ప్రభుత్వాలు లేబర్ కోడ్ చట్టాలను తీసుకురావడం దుర్మార్గం. ఈ చట్టాలన్ని కార్మికులు ఎదిరించలేకపోతే భవిష్యత్తులో 8 గంటల పని



దినం గానీ, కనీస వేతనాలు అమలు చేయమని గానీ, సమాన పనికి సమాన వేతనం ఇమ్మని కానీ అడగడానికి ఎటువంటి హక్కు లేకుండా కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే మే 20న కార్మికులంతా దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. అందులో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనడమే కాకుండా ప్రజలను భాగస్వామి చేసి లేబర్ కోడ్ చట్టాలను తిప్పుకొట్టేలా పోరాటానికి సిద్ధపడాలి.

గొర్లె వెంకట రమణ,
సిఐటియు జిల్లా కోశాధికారి,

1ST MAY LABOUR DAY

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలకు ఇవే మా మేడే శుభాకాంక్షలు






శనపతి కృష్ణ — అధ్యక్షులు
తోలాపు రమేష్ — ప్రధాన కార్యదర్శి
రంకిరెడ్డి శంకరరావు — గౌరవ అధ్యక్షులు
ఆర్. రాము — జిల్లా నాయకులు

రెడ్డి నారాయణరావు — మండల కమిటీ సభ్యులు
కుప్పిలి అప్పారావు — మండల కమిటీ సభ్యులు
ఏగిరెడ్డి వాసు — మండల కమిటీ సభ్యులు
టుంపిల్లి వెంకటరమణ — మండల కమిటీ సభ్యులు
సారిక గోపి — మండల కమిటీ సభ్యులు

వేణుగోపాల భవన నిర్మాణ కార్మిక సంఘం
(సిఐటియు అనుబంధం)
సీతానగరం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ వెంకట సాయి వృద్ధాశ్రమం
R.No.120/15
విజన్ స్కూల్ ఎదురుగా, శివాజీ కోలనీ, ప్రదీప్ నగర్, వైజాగ్ రోడ్, విజయనగరం

ఒక్క రోజు ఆశ్రమవాసుల భోజనం ఖర్చు నిమిత్తం

ఉదయం : 8.30గం॥లకు కాఫీ, స్నాక్స్, బ్రాక్‌ఫాస్ట్ 2000/-
మధ్యాహ్నం : 12.30గం॥లకు భోజనం 3000/-
సాయంత్రం : స్నాక్స్ అండ్ డిన్నర్ 2000/-

ఒక్క రోజంతా విరాళం - 5116/-
మహారాజ పోషకులు సంవత్సరంలో ఒక్కరోజు విశిష్ట భోజనం 10116/-

శ్రీ ఎస్.వి.ఎస్.మ్యారేజ్ బ్యూరో
ప్రదీప్‌నగర్ జంక్షన్, వైజాగ్ రోడ్డు, విజయనగరం

ఎస్.వి.ఎస్.లేడీస్ హాస్టల్
రుచికరమైన భోజనం, ఆహ్లాదకరమైన వాతావరణం



కె.అనురాధ — సెల్ : 9347978375
కె.ఆంజనేయులు — సెల్ : 9440435006

Karnataka Bank Ltd., Vizianagaram Branch
Current A/c No. 7972000100048201, IFSC Code : KARB0000797

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు



ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలకు ఇవే మా మేడే శుభాకాంక్షలు





దావాల రమణారావు — అధ్యక్షులు
యమ్మల మన్మధరావు — ప్రధాన కార్యదర్శి
గర్లి వెంకటరమణ — కోశాధికారి

ఎన్.వై.నాయుడు — కార్యదర్శి
వి.ఇందిర — ఉపాధ్యక్షులు
ఎం.ఉమామహేశ్వరి — ఉపాధ్యక్షులు
వి.రామలక్ష్మి — ఉపాధ్యక్షులు
వై.శాంతకుమారి — ఉపాధ్యక్షులు
ఆర్.వేణు — ఉపాధ్యక్షులు
బి.జ్యోతిలక్ష్మి — సహాయ కార్యదర్శి
ఆర్.రాము — సహాయ కార్యదర్శి
బి.వి.రమణ — సహాయ కార్యదర్శి

సిఐటియు జిల్లా కమిటి
పార్వతీపురం మన్యం జిల్లా

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు, నాయకులకు, అధికారులకు, ఆటో యూనియన్ సభ్యులకు
మేడే శుభాకాంక్షలు




మామిడి రాజు — అధ్యక్షులు
రఘుమండ ఈశ్వరరావు — ఉపాధ్యక్షులు

శ్రీ యల్లమాంబ ఆటో వర్కర్స్ యూనియన్
కోటారుబిల్లి జంక్షన్ మరియు బుడతనాపల్లి స్టాండు
గంట్యాడ మండలం



అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు



వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలకు
మేడే శుభాకాంక్షలు



మిరప నారాయణరావు — వైసిపి నాయకులు, కొత్తపేట గ్రామం, నెల్లిమర్ల మండలం
మిరప శాంతికుమారి — ఎంపిటిసి, కొత్తపేట గ్రామం, నెల్లిమర్ల మండలం



ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలకు ఇవే మా మేడే శుభాకాంక్షలు



కె.వి.శివానందకుమార్
సూపరింటెండెంట్ ఇంజనీర్ (రిటైర్డ్), ఆర్‌డబ్ల్యుఎస్, విశాఖపట్నం

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షక ఉద్యోగులకు, ఆశావర్కర్లకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
మేడే శుభాకాంక్షలు







వి.లక్ష్మి — జిల్లా గౌరవ అధ్యక్షురాలు
బి.పైడిరాజు — జిల్లా అధ్యక్షురాలు
ఎస్. అనసూయ — జిల్లా ప్రధాన కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్
విజయనగరం జిల్లా కమిటీ
(సిఐటియు అనుబంధం)



గర్లి వెంకటరమణ (సన్యాసి)
సిఐటియు కోశాధికారి
పార్వతీపురం మన్యం జిల్లా

సమ సమాజ స్థాపన కోసం... నవ సమాజ నిర్మాణం కోసం... సమకాలీన సమస్యల పరిష్కారం కోసం... మనమంతా చేతులు కలుపుదాం.. కార్మిక, కర్షక సోదరులకు

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే శుభాకాంక్షలు



అంగన్‌వాడీ బందలుప్పి సెక్టార్ కార్యకర్తలు మరియు హెల్పర్స్
టి. రాజేశ్వరి — పులిగుమ్మి, బందలుప్పి
దోకుల కల్పన — బందలుప్పి - 2, బందలుప్పి

అంగన్‌వాడీ పెదమరికి సెక్టార్ కార్యకర్తలు మరియు హెల్పర్స్
లీడర్ : ఎం. అలివేలు, అడ్డాపుశీల 2

అంగన్‌వాడీ పెదబొండపల్లి సెక్టార్ కార్యకర్తలు మరియు హెల్పర్స్
లీడర్ : వి.ధర్మావతి, జ్యోతి, ఎంఆర్ నగరం 2

అంగన్‌వాడీ నర్సిపురం సెక్టార్ కార్యకర్తలు మరియు హెల్పర్స్
లీడర్ : బి.ప్రమీళ, ఎ.చిన్నమ్మలు, నర్సిపురం 6

అంగన్‌వాడీ డోకిశీల సెక్టార్ కార్యకర్తలు మరియు హెల్పర్స్
లీడర్ : బి. నీలవేణి, కె.ములగ